నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం జులై 30, 2024 | www.navatelangana.com

ఆగస్టు 9న సెలవుదినంగా ప్రకటించాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆగస్టు 9 సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని నందిగామ గ్రామంలో ఆగస్టు-9 అంతర్జాతీయ దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి 1994 సంవత్సరం నుంచి 2014 వరకు రెండు దశాబ్దాల కాలంలో ఆదివాసులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాలకు సూచించాయని, ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9 రోజును సెలవు దినంగా ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు. సెలవు దినంగా ప్రకటిస్తే ఆదివాసులలో ఉన్న ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు స్వేచ్ఛగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి, అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. కాటారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తైనేని శంకర్, తైనేని రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి గణేష్, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తైనేని శ్రీరామ్, సంఘం సభ్యులు బొడ్డు సదానందం, లక్ష్మయ్య కాల్వపల్లి మల్లయ్య, తైనేని నాగేష్ గుండ్ల నారాయణ, సంఘం చిలుకల రాజయ్య, గంజి గట్టయ్య సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఎడ్ల సంతోష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత శుక్రవారం కాళేశ్వరం బీఆర్ఎస్ నాయకుల పర్యటనలో భాగంగా మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి విలేకరులను చులకనగా చూడటాన్ని జర్నలిస్టుల సమాజం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జర్నలిస్టుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే జర్నలిస్టుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన జర్నలిస్టుల పక్షాన నిలిచిన కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రమేష్, నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, వడ్లూరి సతీష్, కనుకుల దేవేందర్, శేఖర్ నాని, మారపెల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

ఏడబ్ల్యు సొసైటీ కాటారం డివిజన్ ఉపాధ్యక్షులుగా తెప్పల రజిత



నవతెలంగాణ-మల్హర్‌రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్-542 వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశం, కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువజన అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ సూచన మేరకు ఎడబ్ల్యూ కాటారం డివిజన్ ఉపాధ్యక్షురాలుగా మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన తెప్పల రజితను ఏకగ్రీవంగా నియామకం చేసిన ట్లు సొసైటీ ఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి పాటుపడతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, కాటారం డివిజన్ యూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్సై గోగి కారి ప్రసాద్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనానికి సంబంధించిన పత్రాలు పరిశీలించి లేనివారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనానికి సంబం ధించిన అన్ని కాగితాలు కలిగి ఉండాలని అన్నారు. ప్రయాణం చేసేటప్పుడు మద్యం సేవించకూడదని, ప్రతి ఒక్కరు చట్టానికి కట్టుబడి ఉం డాలని అన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ రమేష్, మల్లయ్య, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉచితంగా కార్ మెకానిక్ శిక్షణ

- సద్వినియోగం చేసుకోవాలి : ప్రథమ్ ఫౌండేషన్ మెంటర్ బాబు



నవతెలంగాణ-రేగొండ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఆటోమొబైల్ రంగంలో ఉద్యోగ కల్పనకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఫోర్ వీలర్, కార్ మెకానిక్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ మెంటర్ మైసా బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల పట్టణంలోని జై హనుమాన్ మల్టీ బ్రాండ్ కార్ కెర్ సేల్స్, సర్వీసెస్ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఫోర్ వీలర్ కార్ మెకానిక్ కోర్సులో శిక్షణతో పాటు ఎన్ఎస్‌డిసి, ప్రథమ్ జాయిం ట్ సర్టిఫికెట్‌తో పాటు ఆటోమేటివ్, ఇండస్ట్రీ రంగంలో టెక్నీషియన్‌గా 100శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అభ్యర్థులు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు లో కొత్త బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ 30 రోజులపాటు కొనసాగుతుందని, 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు యువత పదో తరగతి పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులు మెమో, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు రెండు పాస్‌పోర్టులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9014697041లో సంప్రదించొచ్చని అన్నారు.

సింగరేణి పరిరక్షణకు..

కేంద్రంపై పోరుకు...

సీపీఐ(ఎం) బస్సు యాత్ర




- రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోల్‌బెల్ట్ ఏరియాలో వారం రోజుల పాటు నిర్వహణ
- ఆగస్టు 2న భూపాలపల్లి జిల్లాలో పర్యటన, ఆగస్టు 5న కొత్తగూడెంలో ముగింపు
- బొగ్గు గనుల వేలం ఆపి... బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్



తెలంగాణ కొంగుబంగారంగా పిలిచే సింగరేణిని కేంద్రప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించి ప్రయివేటీకరించాలని యత్నిస్తోంది. ఇందులో భాగంగా కొన్ని బొగ్గు బ్లాకులను వేలం వేయాలని నిర్ణయించింది. ఇప్పటికే నాలుగు బొగ్గు బ్లాకులను బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించింది. ఇలా బొగ్గుబ్లాకులన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తే రానున్న రోజుల్లో సింగరేణి బలహీనపడి మూతపడే పరిస్థితి వస్తుంది. తాజాగా మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకును కూడా వేలంలో పెట్టింది. దీన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను చేపట్టారు. ఈ నెల 29న ప్రారంభమైన ఈ యాత్ర సింగరేణి వ్యాప్తంగా వారం రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటికే ఈ బస్సు యాత్ర మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించారు. ఆగస్టు 1న జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకొని, 2న జిల్లా కేంద్రంలో పర్యటించనుంది. ఇక్కడి నుంచి మణుగూరు కొత్తగూడెంకు ఆగస్టు 5న చేరుకుంటుంది. అక్కడే ముగింపు సభ జరగనుంది. ఈ బస్సు యాత్రలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్ వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పైళ్ల ఆశయ్య బృందం పాల్గొననుంది.

సింగరేణి మనుగడ కోల్పోతుంది



ఇప్పటికే బావులలో సమస్యలతో సతమతమవుతున్నాం. ట్రావెలింగ్ రోడ్డు వెంటిలేషన్ సరిగా లేదు. కలుషిత నీరు గాలితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. అయినా భరిస్తున్నాం. ఇప్పుడు కొత్తగా ప్రైవేటీకరణ అంటే సింగరేణి మనుగడ కోల్పోతుంది. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.

-అగ్గు బాపు, సింగరేణి కార్మికుడు, కేటీకే-6 ఇంక్లైన్, భూపాలపల్లి

వారసత్వ ఉద్యోగాలు లేకుండా పోతాయి



బావిలో సరైన సౌకర్యాలు లేవు. మెటీరియల్ బోల్ట్ పిన్నులు, పట్టీలు పిన్ బోల్ట్ లు, సరిగా అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. తప్పదు కదా అని భరిస్తున్నాం. ఇక సింగరేణి ప్రైవేటీకరణ చేస్తే వారసత్వ ఉద్యోగాలు లేకుండా పోతాయి. కాబట్టి సింగరేణి కాపాడుకోవాలి.

-జరుపుల సక్రు నాయక్, సింగరేణి కార్మికుడు, కేటీకే-5 ఇంక్లైన్, భూపాలపల్లి


నవతెలంగాణ-భూపాలపల్లి

ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి అంచెలంచలుగా అభివద్ధి చెందుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంగా ఎదిగింది. జిల్లాకే తలమానికంగా సింగరేణి మారింది. భూపాలపల్లిలో సింగరేణి ప్రారంభమై 35ఏండ్లు పూర్తిచేసుకుంది. 1988 జులై 15వ తేదీన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కాకతీయఖని-1ఏ ఇంక్లైన్ గనిని ప్రారంభించారు. అప్పటి నుంచి దినదినాభివద్ధి చెందుతూ నేటికి కాకతీయఖని-5, 6, 8 ఇంక్లైన్‌లతో పాటు ఓసీ-2, ఓసీ-3లుగా ఏర్పడి ఎంతోమందికి జీవనా ధారంగా మారింది. సింగరేణిలో పనిచేసే కార్మికులతో సహా తమ కుటుంబ సభ్యులంతా సింగరేణి సంస్థను కన్నతల్లిలా భావిస్తారు. అత్యంత వేగంగా పారిశ్రామికంగా అభివద్ధి చెందుతున్నది అంటే ఇక్కడ సింగరేణి గనులే కీలకంగా మారాయి. జిల్లాలో 4 బొగ్గు బావులు, 2 ఓపెన్ కాస్ట్ గనులు కొనసాగుతున్నాయి. ఇందులో 5500 పర్మినెంట్ సింగరేణి కార్మికులు కాగా 2310 కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. సింగరేణి గనుల ఏర్పాటుతో భూపాలపల్లి అంచె లంచెలుగా ఎదిగి జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా ఏర్పాటై నేడు అన్ని రంగాల్లో దూసుకు పోతోంది. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రితో పాటు వైద్య కళాశాల ఉన్నాయి.

భూపాలపల్లి జిల్లాలో పర్యటన ఇలా..

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఈ నెల29 న ప్రారంభమైన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ఆగస్టు 1న రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. ఆగస్టు 2న ఉదయం సింగరేణి 5 ఇంక్లైన్, 6 ఇంక్లైన్ బావులలో గేట్ మీటింగ్‌లో పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలోనీ పలు కాలనీలలో బస్సు యాత్ర కొనసాగుతుంది. సాయంత్రం 4 గంటలకు హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన బస్సు యాత్ర బృందం కార్నర్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో కార్నర్ మీటింగ్ లో మాట్లాడతారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి



సింగరేణి బొగ్గుబ్లాకులను వేలం వేసి ప్రయివేటీకరణకు అప్పగిస్తే తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రత్యక్షంగా.. పరోక్షంగా వివిధ వర్గాలకు చెందిన సుమారు 5లక్షల మందికి నష్టం వాటిల్లుతుంది. జిల్లాలో 2 ఓపెన్ కాస్ట్ గనులు, 4 అండర్ గ్రౌండ్ గనులు ఉండగా సుమారు ఎనిమిది వేల కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.వీరికి ఉపాధి దూరమవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో అందరినీ కలుపుకొని పోరాటం సాగించాలి. సింగరేణి పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్ర ఆగస్టు 2న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనుంది. కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలి.

-బందు సాయిలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, భూపాలపల్లి

ఐక్య పోరాటంతోనే సింగరేణికి భవిష్యత్



బొగ్గుబ్లాక్లను ఇప్పటికే కోల్ ఇండియాలో వారికి కావలసినటువంటి కేటాయించుకున్నారు. వారు టెండర్లలో పాల్గొనాల్సిన అవసరం లేదు. వారికి సరిపడా బొగ్గు బ్లాక్లు లు ఉన్నాయి. సింగరేణిలో ఆ పరిస్థితి లేదు. కొత్త బ్లాకులు వస్తే తప్ప సింగరేణికి మనుగడలేదు. కాబట్టి తెలంగాణలోని బొగ్గు బ్లాక్షలు మొత్తం సింగరేణికే కేటాయించాలని పోరాటం సమంజసమైనది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటులో సింగరేణి ప్రైవేటీకరణ చేయడం లేదనే మోసపూరిత మాట. ఇలా తప్పుడు ప్రచారం చేసి సింగరేణినికి భవిష్యత్తు లేకుండా చేస్తే కార్మికులు క్షమించరు. ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని అందరం నడుంబిగించి ఐక్య పోరాటం చేస్తే తప్ప సింగరేణి భవిష్యత్తు ఉండదు.

- కంపేటి రాజయ్య, బ్రాంచి కార్యదర్శి, భూపాలపల్లి, సింగరేణి కాలరీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)

గంజాయి ముఠా అరెస్ట్ : డీఎస్పీ సంపత్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గంజాయి ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. భూపాలపల్లి పోలిస్‌స్టేషన్ పరిధి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద కూరగాయల సంతలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై డి సుధాకర్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని కాసింపల్లికి చెందిన దేవర కిషోర్, మోకిడి అజయ్, హుజురాబాద్ రంగాపూర్‌కు చెందిన రెడ్డబోయిన అరవింద్ ముగ్గురు గంజాయితో పట్టుబడ్డారు. వారి నుంచి సుమారు రూ.83,375 విలువైన 3కిలోల335 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ, ఎస్టీ హాస్టల్స్‌లో వైద్య శిబిరాలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బీసీ(బాలురు), ఎస్టీ(బాలికలు) హాస్టల్స్‌లో సోమవారం కాళేశ్వరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. 53 మందిని పరీక్షించి, ముగ్గురి రక్త నమూనాలుసేకరించారు. మలేరియా, రాపిడ్ టెస్ట్‌లు చేసి వివిధ అనారోగ్య సమస్యలున్న వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం హాస్టల్ పరిసరాలను వైద్యులు, వైద్య సిబ్బంది పరిశీలించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. హాస్టల్ చుట్టూ డ్రై డే నిర్వహించి వార్డెన్‌లతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ హరిణి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత, వెంకటమ్మ, బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సాంబయ్య, ఎస్టీ బాలికల హాస్టల్ వార్డెన్ సరిత, ఆశ వర్కర్స్ శైలజ, మాధవి, రుద్ర పాల్గొన్నారు.



మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి పెరుగుతున్న వరద

85 గేట్లు ఎత్తివేత, 5,79,860 క్యూసెక్కుల నీరు విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద పోటెత్తడంతో సోమవారం మేడిగడ్డ బ్యారేజీకి 5,79,860 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. కాళేశ్వరం గోదావరి ఒకరోజు తగ్గడం మరో రోజు పెరగడం జరుగుతుంది. అన్నారం బ్యారేజీకి 7వేలక్యూసెక్కులకు పైగా నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



నవతెలంగాణ-గణపురం

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని సోమవారం నుండి ప్రారంభించారు. టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమంలో భాగంగా గణపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో భూపాలపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ బి మల్హూర్‌నాయక్ పర్యటించారు. ఎస్ఎస్-01, 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గద్దె ఎత్తును పెంచడం, కొత్త ఏబీ స్విచ్‌లు, హెచ్‌జి ఫ్యూసెట్లు, డ్యామేజ్ అయిన పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని రైతులకు సూచించారు. పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులుంటే విద్యుత్‌శాఖ వారికి తెలియజేయాలన్నారు. విద్యుత్‌శాఖ సిబ్బంది నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏడీఈ బి శ్రీనివాస్ యాదవ్, ఏఈ వెంకటరమణ, సబ్ ఇంజినీర్ రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్య కన్నునాయక్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ.1.25 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం జులై 30, 2024
www.navatelangana.com

నేడు రెండవ విడత రైతు రుణ మాఫీ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణ మాఫీ రూ.లక్ష నుండి లక్షన్నర లోపు రెండో విడత నిధులను విడుదల చేయుటకు మంగళవారం (నేడు) మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రి హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభిం చడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఉష తెలిపారు. ఇందుకుగాను వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, వరంగల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఎంపికచేసిన అర్హులైన రైతులు, సంబంధిత అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

ఇల్లందకు చేరుకున్న సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం

అభివృద్ధి పథకాలపై అధ్యయనం

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేయుటకు గాను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామాన్ని చేరుకున్నట్లు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు గురు సభ్యులతో కూడిన ఈ బృందం 29 జూలై నుండి ఆగస్టు 3 వరకు గ్రామంలో సందర్శించి పలు ప్రభుత్వ శాఖల పనితీరును పరిశీలించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకుగాను సోమవారం మండల గ్రామస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ నిర్వహించే పలు రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఓ నాగేశ్వర్‌రావు, ఏపీఎం వేణు, సీసీ గోలికొమురయ్య, టీఏ రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వీవోఏలు శోభ, రమ్య, స్రవంతి, రమ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు మాధవి, భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి: ఏసీపీ

నవతెలంగాణ- పర్వతగిరి



రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య సూచించారు. వర్ధన్నపేట పట్టణంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం ఏసీపీ అంబటి నరసయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవేలో వెళ్లేటప్పుడు యూ టర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు తల్లిదండ్రులు, పిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటన పునరావతం కాకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలపై ఇద్దరికంటే ఎక్కువమంది ప్రయాణించవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో బాలుడు మృతి

నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు

నవతెలంగాణ-చెన్నారావుపేట



డాక్టర్ల నిర్లక్ష్యం తో గిరిజన విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని బోడ మాణిక్యం తండాలో చోటు చేసుకుంది. హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్ లో జ్వరంతో బాలుడు మృతి చెందగా డాక్టర్ల నిర్లక్ష్యం తో బాలుడు మృతి చెందాడని కుటుం బసభ్యులు ఆరోపిస్తున్నారు.నిన్న ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్షన్ వేశారని చెబుతున్నారు. ఆ ఇంజక్షన్ వికటించే ఈ రోజు బాలుడి మతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల నాయకులు బాలుడి స్వ గృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలుడి జీవన్ తండ్రి భూక్య మోహన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తున్నాడు.ఈకార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ వీరారెడ్డి మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి ఎల్లాయగుడెం, మాజీ ఎంపీటీసీ రమాబాయి, మైబు సింగ్ రాథోడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, నాయకులు బొంత శ్రీను, కుండే కుమారస్వామి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్, బానోత్ రమేష్ నాయక్, భాస్కర్ నాయక్ శంకర్ నాయక్, నాయకులు మెంతుల రమేష్, శ్రీనివాస్ రెడ్డి, బాబు భాష బోయిన భిక్షపతి బాషబోయిన రమేష్, భూక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి

సమస్యలకు నిలయంగా సంక్షేమ వసతిగృహాలు

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని వసతి గృహాల సమస్యలపై అధ్యయనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆరూరి కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల పాకెట్ మనీని తక్షణమే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను రూ. 2500 లకు, ప్యాకెట్ మనీ రూ.వెయ్యికి పెంచలన్నారు. హాస్టల్ విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని, సురక్షిత మంచినీటిని అందించాలన్నారు. నగరంలో చాలావరకు వసతి గృహాలు అద్దె భవనాలలో నడిపిస్తున్నారని దీనివల్ల సరైన పరిశుభ్రత లేక ఇరుకు గదుల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం కావడంతో విద్యార్థులను దోమలు విపరీతంగా కుట్టడంతో రోగాల బారిన పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. హాస్టల్ పిల్లలకు ప్రతిరోజు ఉదయం కిచిడి మాత్రమే టిఫిన్ పెట్టడం సరికాదని వారికి ఇడ్లీ, వడ, పూరి, దోషా లాంటి టిఫిన్స్ తోపాటు సన్న బియ్యం అన్నం అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సంక్షేమ హాస్టల్స్ ను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై సర్వే నిర్వహించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊసిల్ల కుమార్, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, మంద కృష్ణ, దారిపెల్లి కుమార్, ఇల్లందుల ఎలీషా, వెలిషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ నిరంతర ప్రకియ: కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కొరకు మీ-సేవాలో ప్రతిరోజు సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించినదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పేర్కొన్నారు. ఇక నుండి కొత్త ఫ్రెష్ సదరం స్లాట్ బుకింగ్ అనేది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఎవరైనా ఎప్పుడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. సదరం రేన్యూవల్ మాత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు.బుక్ చేసుకోగానే స్లాట్ ఉన్నచో, స్లాట్ క్యాంపు తేది, వెన్యూ చూపెడుతుందన్నారు. స్లాట్ లేనిచో రిజర్వు లో ఉంటుందని, ఎప్పుడైతే స్లాట్ షెడ్యూల్ ఇస్తారో, వారికి ఆటోమేటిక్ గా స్లాట్ అలాట్‌మెంట్ జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుక్ కాగానే, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డిపార్ట్‌మెంట్ ద్వారా ఎస్ఎంఎస్ పంపడం జరుగుతుందని, అందులో క్యాంపు, స్లాట్ వివరాలు వారికి తెలియజేయబడుతుందని తెలిపారు. మీ-సేవా ఆపరేటర్లు, విఎల్ఈ లు అందరూ, సిటిజన్ యొక్క మొబైల్ నెంబర్‌ను జాగ్రత్తగా, వెరిఫై చేసి నమోదు చేయవలెనని సుంచించారు. ఎడిట్ ఆప్షన్ కూడా క్యాంపు లాగిన్ నుండి తీసి వేయటం జరిగినదని, అన్ని వివరాలు స్పెలింగ్ మిస్టెక్ లేకుండా ఎంట్రీ చేయగలరని, ఫోటో స్కాన్ కూడా మంచిగా చేసి అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు.

పడకేసిన.. ప్రజారోగ్యం..





పారిశుధ్య లోపంతో పెరుగుతున్న విష జ్వరాలు అధికారులు మా గోడు పట్టించు కోవట్లేదని ప్రజల ఆవేదన

నవతెలంగాణ-వాజేడు:

మా గ్రామం లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచిపోయి వీధులన్నీ బురదమయమై, విపరీతంగా దోమల వ్యాప్తి జరగడంతో, గ్రామంలో విషజ్వరాల(మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ) సంఖ్య పెరుగుతున్నాయని, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా మా గోడు పట్టించుకోవడంలేదని, వాజేడు మండల కేంద్రం శివాలయం వీధి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గోదావరి వరదలు ముంపుకు గురైన గ్రామాలలో వరద నీరు నిలిచిపోవడంతో గ్రామాలన్నీ బురద మయ్యాయి.దీంతో విపరీతమైన దోమల వ్యాప్తి జరుగుతుందని, దోమ కాటుకు గురై ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని, పంచాయతీ, వైద్య అధికారులు స్పందించి గ్రామాల్లో వైద్య శిభిరాలు, పారిశుధ్య పనులు, చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. వాజేడు మండల కేంద్రం శివాలయం వీధిలో డ్రైనేజీలు లేని కారణంగా వర్షపు నీరు నిలిచి, దుర్వాసన వెదజల్లడంతో విష రోగాల బారిన పడుతున్నామని, రాత్రి పూట ఇళ్లలోకి విష పురుగులు, పాములు, తేల్లు వస్తున్నాయని, ఇంటి నుండి బయటకు రావాలంటే ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నామని, ఈ విషయమై పలుమార్లు అధికారులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామం లో విష జ్వరాలు పెరుగుతున్నాయని, గ్రామం లో ఒకే ఇంట్లో ముగ్గురికి, మరో ఇరువురు జ్వరాలతో బాధపడుతున్నారు.గ్రామం మొత్తం జ్వరాలు విస్తరించక ముందే అధికారులు స్పందించి విష జ్వరాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

కోప్పనాతి క్రిష్ణ మూర్తి, గ్రామస్తుడు



మా గ్రామం లో ఇళ్ల చుట్టూ వర్షం నీరు బురదతో పేరుకు పోయాయి, అధికారులకు చెప్పినా పట్టించు కోవడం లేదు. దీంతో గ్రామంలో జ్వరాలు విస్త రిస్తున్నాయి. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఖిలా వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని పీఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 30, 31న (నేడు, రేపు) రెండు రోజులపాటు జరుగుతున్న సైధాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. సోమవారం శివనగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకల రవి మాట్లాడుతూ ఈశిక్షణ తరగతులలో సమకాలిక రాజకీయ పరిస్థితులపై సమాజంలో పెరిగిపోతున్న మతోన్మాదంపై, లౌకికవాదంపై, మార్క్సిజం అంటే ఏమిటి అనే అంశాలపై లోతైన శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలపై, సమాజంలో మార్పు కోసం మతోన్మాదంపై ఎలా పోరాడాలో అదేవిధంగా సమసమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు చేయాల్సిన పోరాటాలు పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం చేయవలసిన పోరాటాలు చర్చకు వస్తాయన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలను తీర్చిదిద్దే విధంగా ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఓర్సు రాజు కార్యవర్గ సభ్యులు ఎండీ.అక్బర్ పాషా, కౌన్సిల్ సభ్యులు ఎండీ.యాకూబ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ కార్మికులకు నిధులు పెంచాలి



బీకేఎంయూజాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మికులకు నిధులు పెంచి, కూలీ భరోసా పథకం ప్రవేశపెట్టాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ)జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. సోమవారం శివనగర్ లో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు హంస మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రాములు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పనులకు రూ.2లక్షల 70 వేల కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలు ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పిన మోడీ ప్రభుత్వ విధానాలలో మార్పు రాలేదన్నారు. పార్లమెంటు సమావేశాలలో వ్యవసాయ కార్మిక సమగ్ర సంక్షేమ చట్టం చేసి అమలుపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలి ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి రూ.6లక్షలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12వేలు ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కూలీలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుడు మోతె లింగారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సిలివేరు విజయ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి రమేష్, నాయకులు పిట్టల సతీష్, జాన్ పాల్, భాగ్య, సారయ్య, అశోక్, సారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన రాహిత్యమే అనారోగ్యానికి కారణం: డీఎంహెచ్‌వో

ఆర్ఎంపీ క్లినిక్‌లు ల్యాబ్‌లు, మెడికల్ షాపుల తనిఖీ

ఫీజు వివరాల బోర్డులు పెట్టాలని ఆదేశం

నవతెలంగాణ-మంగపేట:



ఆరోగ్య పరిరక్షణ పై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడమే వారి అనారోగ్యానికి ప్రధాన కారణమని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. సోమవారం మండలానికి వచ్చిన ఆయన మండలంలో విస్తతంగా పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. మండల కేంద్రంలోని పలు ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను, ఆర్ఎంపీ వైద్యుల క్లినిక్‌లను, మెడికల్ షాపులను తనిఖీ చేసినట్లు వెల్లడించాడు. ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిలో ఉన్న వైద్యాన్ని మాత్రమే చేయాలని, పరిమితికి మించిన ఆంటీ బయోటిక్ డోసులను ఇవ్వకూడదని సూచించారు. ప్రైవేటు ల్యాబ్‌ల నిర్వాహకులు తాము చేసే పరీక్షలకు సంబంధించిన ఫీజుల వివరాల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శనిగకుంట గ్రామంలో డాక్టర్ యమున నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ అప్పయ్య సందర్శించి సంతప్తిని వ్యక్తం చేశాడు. శనిగకుంటలో గతంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంతమందికి వైద్యం అందించారు.. ప్రస్తుతం వైద్య శిబిరంలో ఎంతమందికి వైద్య పరీక్షలు జరిపింది అనే వివరాలను యమునను అడిగి తెలుసుకున్నారు. నరసింహసాగర్ లోని హెల్త్ సెంటర్ ను పరిశీలించి ప్రజలకు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పేరుకుపోయిన చెత్తను, పాత టైర్లను, వాడి పడేసిన కొబ్బరి బొండాలను, పేడ తట్టలను గమనించి వాటిలో లార్వా రూపంలో ఉన్న దోమలను ప్రజలకు చూపిస్తూ అవి ఏ విధంగా దోమలుగా మారి అనారోగ్యాన్ని కలగజేస్తాయో తెలిపాడు. అపరిశుభ్ర వాతావరణం అనారోగ్యానికి ఏ విధంగా కారణమవుతుందో వివరించారు. నరసింహ సాగర్ గ్రామంలో రోడ్లపై నిల్వ ఉన్న మురికి నీటి గుంతలను స్థానిక యువకులతో కలిసి పూడ్చారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్యేకాధికారి తులా రవికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున, సూపర్ వైజర్లు పద్మ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి..


నవతెలంగాణ-వెంకటాపురం



ఆగస్ట్ 9న ప్రపంచ అధివాసీల దినోత్సవం ఆదివాసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవాలని సోమవారం .మండలం కేంద్రంలో ఆదివాసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం పిలుపు నిచ్చారు. ఈసుమావేశంలో ఆదివాసి ఐక్య సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.. ఈ సమావేశానికి గోండ్వానా సంక్షేమ పరిషత్ పూనేం సాయి అధ్యక్షత వహించారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ సంఘల నాయకులు మాట్లాడుతూ.ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా సెలవు దినంగా ప్రకటిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లా డుతూ మన ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు జీవోలు నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.ఈకార్యక్రమంలో ఆదివాసీ ఐక్యసంఘం నాయకులు, ఉపా ధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించవద్దు: ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎట్టి పరిస్థితుల్లో తీవ్రవాదులైన మావోయిస్టులకు సహకరించవద్దని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్సై ఎ.కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో గల కోడిసె లకుంట గుత్తి గూడెంను సిబ్బందితో కలిసి ఎస్సై కమలాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ గూడెం ప్రజలతో మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అపరిచితులకు, మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆశ్రయం కల్పించవద్దన్నారు. తాడువాయి గుండాల ఎదురుకాల్పుల్లో గాయపడిన నక్సలైట్లు ఇటుగా వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

ఉపాధ్యాయురాలు శిరీష సస్పెన్షన్ ను ఉపసంహరించుకోవాలి

ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ-ములుగు





ఖమ్మం జిల్లాలో ఉపాధ్యా యురాలు శిరీష సస్పెన్షన్ ను ఉపసంహరి ంచుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్‌లు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థి యొక్క సమగ్ర మూర్తిమత్వ అభివద్ధి కోసం ఎంతో మంది ఉపాధ్యాయులు అనేక రకాలుగా కషి చేస్తున్నారని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలనే ఉద్దేశంతో కొన్ని సందర్భాలలో విద్యార్థులను దండించవలసి వస్తుందన్నారు. నేటి సమాజంలోని పిల్లలు సోషల్ మీడియా ఇతర కారణాలతో వారి యొక్క దుస్తులు గాని జుట్టు అలంకరణ గాని వికతంగా ఉంటూ భయానక పరిస్థితులలో ఉంటున్నారని, అటువంటి పరిస్థితులలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై తప్పకుండా ఉంటుందని గుర్తు చేశారు. ఈరోజు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టకపోతే భవిష్యత్తు కాలంలో వారు సమాజ విద్రోహ శక్తులుగా మారే ప్రమాదం ఉంటుందని, అందులో భాగంగానే ఖమ్మం జిల్లాలోని ఉపాధ్యాయురాలు శిరీష విద్యార్థులకు హేయిర్ కటింగ్ చేయించి ఉంటుందన్నారు. అంతేగాని విద్యార్థులపై వ్యక్తిగత కక్ష తో చేయలేదని, దీనిని అర్థం చేసుకొని విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచాల్సిన అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు టీచర్ యొక్క ప్రవర్తనను తప్పు పట్టడం, ఈ కారణంతో సస్పెన్షన్ చేయడము ఎస్టీయూ ములుగు జిల్లా శాఖ ఖండిస్తుందన్నారు. తల్లిదండ్రులు, అధికారులు టీచర్ చేసిన చర్య కేవలం విద్యార్థులను సరైన దారిలో నడిపించడానికి మాత్రమే చేసిందని అర్థం చేసుకొని శిరీష టీచర్ ను వెంటనే విధుల్లోకి తీసుకొని, మిగతా ఉపాధ్యాయులలో అంకితభావాన్ని, విద్యార్థులలో సమగ్ర మూర్తిమత్వ అభివద్ధిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కషి చేసేలా ఉండాలని ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ పేర్కొన్నారు.

యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీగా అశ్విన్ రాథోడ్ నామినేషన్ దాఖలు

ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలి

సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్

నవతెలంగాణ-తాడ్వాయి



రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్, మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్యల ఆశీస్సులతో ములుగు జిల్లా వాసి అయిన అశ్వినీ రాథోడ్ తెలంగాణలో జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా అశ్విని రాథోడ్ నామినేషన్ దాఖలు చేశారని వారిని అత్యధిక మెజార్టీతో మద్దతు తెలిపి, సభ్యత్వం పొందాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా గజ్జల రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా మన ములుగు జిల్లా వాసి మంత్రి ఆదేశాల మేరకు నామినేషన్ దాఖలు చేశారని, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు సహకరించి భారీ స్థాయిలో సభ్యత్వాలు చేర్పించి అత్యధిక మెజార్టీ తో ఆశీర్వదిస్తారని కోరారు.

నేడు రెండో విడత రైతు రుణమాఫీ ప్రారంభం..

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రూ.లక్ష నుండి లక్షన్నర లోపు రెండో విడత నిధులను విడుదల చేయుటకు ఈనెల 30 న బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చే హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర సోమవారం తెలిపారు. 30న మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, ములుగు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఎంపికచేసిన అర్హులైన రైతులు, సంబంధిత అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



బాధితకుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్ట తండా పరిధి లోని జగ్గుతండా లో బానోత్ చక్రు అనారోగ్యం తో మరణించగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్, నాయకులు లచ్చు నాయక్, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, మైనార్టీ నాయకులు ఎస్కే అక్బర్ పాషా, పార్టీ అధ్యక్షులు వాగ్య నాయక్, మురారిశెట్టి మహేష్, మాజీ సర్పంచ్ జగ్గునాయక్, మాజీ ఉప సర్పంచ్ రవి, సపావట్ రమేష్, సోమ్లానాయక్, బానోత్ ఈర్య తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండవ విడత రుణమాఫీ

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు మంగళవారం రెండవ విడత రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుసంధానంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రుణమాఫీ లబ్ధిపొందిన రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారుల ఎంపిక మేరకు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంకు అధికారులు, బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు, సహకార బ్యాంకు అధికారులు హాజరుకావాలని కోరారు.

బాధితులకు చైర్మన్ జంగా పరామర్శ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



47వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగారెడ్డి సోమవారం పరామర్శించారు. 47వ డివిజన్ నాయకురాలు అర్చన కుమారుడిని, ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన ఎండి.ఇర్ఫాన్‌లు రోహిణి హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం చైర్మన్ రాఘవరెడ్డి ఇరువురి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని డాక్టర్‌తో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ, జంగా వీరాభిమాని అయినా అశోక్ తల్లి కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సందెల విజయ్ కుమార్, కాసర్ల నాగేష్, గంగుల రాజిరెడ్డి, సత్య వరం మధుకర్, మద్దెల శోభారాణి, కృప వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 9న ఢిల్లీలో మాదిగల మహా ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని చెప్పి డిమాండ్ చేస్తూ ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మాదిగల మహా ధర్నావిజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతురి వెంకన్న పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం జిల్లా ఇంచార్జ్ సాతూరి వెంకన్నమాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలుమారి బాలస్వామి, జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండలో విడుదలచేశారు. ఈ సందర్భంగా సాతూరి వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చి మూడు పర్యాయాలు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినా ఎస్సీ వర్గీకరణ పై నోరు మెదపకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

ఎస్సీ వర్గీకరణ జరగక పోవడం వల్ల మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలకు విద్యాపరంగా, వైద్యప రంగా, ఆర్థికంగా, సామాజికంగా, తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు మస్కె సదయ్య, రాష్ట్ర కార్యదర్శి సాతూరి కోమల, జిల్లా నాయకులు చిలుక గోపి, తూముల రాజ్‌కుమార్, కొడవటి తిరుపతి, గంగారపు యశ్వంత్, ఇలాపాక దయసాగర్, చిలుక రాజేష్, లక్షమల ప్రకాష్, తుడుముల నంద కిషోర్, దామెర కరుణ తదితరులు పాల్గొన్నారు.

వాసుదేవరెడ్డిపై ఆరోపణలు అర్థరహితం

నవతెలంగాణ-శాయంపేట

వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి పై మంత్రి ధనసరి సీతక్క చేసిన ఆరోపణలు అర్థరహితమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ మున్నా అన్నారు. మండలంలోని పత్తిపాకలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎమ్మెల్యే హరీష్‌రావు ఆసరా పెన్షన్ ల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, మంత్రి సీతక్క ఆసరా పెన్షన్ల గురించి చెప్పకుండా, అసెంబ్లీలో మాజీ వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవా రెడ్డి పై చేసిన ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయనపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. దివ్యాంగులు రాజకీయంగా ఎదిగేందుకు సహకరించాలని మంత్రి కోరారు.

బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన చిట్టి బొమ్మల నరేష్ తండ్రి చిట్టి బొమ్మల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన దశదిన కార్యక్రమానికి నరేష్ టెన్త్ క్లాస్ మేట్స్ అందరూ హజరై నరేశ్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింహస్వామి, రామకృష్ణ చందు, అనుచందర్, సుభాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-హసన్‌పర్తి



కార్మిక వర్గ హక్కులకై, కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఈ నెల 4వ తేదీన వరంగల్ చార్ బౌలి పద్మశాలి భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘం జిల్లా నాయకుడు గాజుల మోహన్ పిలుపునిచ్చారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో నిర్వహించిన కరపత్రాల ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50లక్షల మంది అసంఘటిత కార్మికులుగా కార్పెంటర్లుగా, ప్లంబర్‌లుగా, భవన నిర్మాణ కార్మికులుగా, రంపం మిల్లు కార్మికులుగా, ఆయిల్‌మిల్ కార్మికులుగా, ఆగర్‌బత్తి తయారు కార్మికులుగా, చేనేత కార్మికులుగా, పెట్రోల్ బంక్, షాపింగ్ మాల్స్, ఎలక్ట్రికల్, ఫ్యాక్టరీ కార్మికులుగా, బీడీ కార్మికులుగా, చేతివృత్తుల కార్మికులుగా, ఆపార్టుమెంట్ వాచ్‌మెన్, మున్సిపాలిటీల్లో చెత్తతీసే కార్మికులుగా, అన్ని రంగాల హమాలీ కార్మికులుగా కొనసాగుతున్నారన్నారు. ఇంకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులుగా, ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేకుండా, నిర్లక్ష్యానికి గురి చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే 36 ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్‌కోడ్స్‌గా రూపొందించి కార్మికులకు అన్యాయం చేస్తోన్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గుబావులను క్రమక్రమంగా ప్రైవేటీకరణ చేస్తున్నాయన్నారు.

ఈనెల 4న నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పెద్దఎత్తున అసంఘటిత కార్మికులు తరలివచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచి హక్కులను సాధించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక సంఘం ప్రతినిధులు బి.రవి, ఎం.ఐలయ్య, కామని, దేవా, శంకర్, ప్రభాకర్, సాయినాథ్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

సీపీ ఫేస్ బుక్ ఫ్రెండ్ రెక్వెస్ట్ ఫేక్

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా ఫేస్ బుక్ అకౌంట్ కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ సృష్టించి ఖాతాదారులకు ఫ్రెండ్ రెక్వెస్ట్ పంపిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా గుర్తించారు. వెంటనే తనపేరు మీద ఫేస్‌బుక్ ఖాతాదారులకు పంపిస్తున్న ఫ్రెండ్ రెక్వెస్ట్ ను ఎవరు కూడా యాక్సెప్ట్ చేయవద్దని ఆయన సూచించారు. తన పేరు మీద వస్తున్న ఫేస్‌బుక్ అకౌంట్ పూర్తిగా ఫేక్ అకౌంట్ అని నిర్ధారించారు.

ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు, బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడానికి నిరసిస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆశాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



- జూలై 30న 'ఛలో హైదరాబాద్'
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- ఆశా వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-నయీంనగర్

ఆశాల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ శిక్షణా తరగతులు సిహెచ్.రాజేశ్వరి అధ్యక్షతన రామ్‌నగర్‌లోని సుందరయ్య భవన్‌లో 2వ రోజు ముగిశాయి. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇస్తామని చెప్పి ఐఏఎస్‌లతో కమిషన్ వేసి ఇవ్వకుండా మోసం చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అ ధికా రంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా వారికి ఫిక్స్ వేతనం ఇవ్వడంలో నిర్లక్ష్యం, వివక్షత చూపుతున్నా రని దీనికి నిరసనగా జులై 30న మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆశాలంతా జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు.

ప్రతీనెలా 2న వేతనాలు ఇవ్వాలని, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఆశాలకు కల్పించాలని, ఏఎన్ఎం, జీఎన్ఎంలలో ఆశాలకు పదోన్నతి కల్పించాలని అందుకు వెయిటేజీ మార్కులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా యూనిఫామ్‌లు ఇవ్వడం లేదని వెంటనేవారికి యూ నిఫామ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఏడాది వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని కోరారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా రాగుల రమేష్, జిల్లా అధ్యక్షురాలు కే.పద్మ, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా సిహెచ్.రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా జే.శ్వేత, కోశాధికారిగా బైరి శోభ, ఉపాధ్యక్షులుగా యాకూబీ, సిహెచ్.శ్రీవాణి, కే.కల్పన, రజిత, పులిలీ, సహాయ కార్య దర్శులు సంధ్య, సూర్యకళ, ఈ.శోభ, వి.రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులుగా రమ, నాగమణి, సునీత, శారదలతో 15మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌పై ఎమ్మెల్యే నాయిని హర్షం

- ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు
- వరంగల్ స్మార్ట్ సిటీకి పెద్ద పీఠ
- దేవాలయ, వైకుంఠధామాల అభివృద్ధికి ప్రత్యేక స్థానం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అసెంబ్లీలో 5వ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్, స్మార్ట్ సిటీ, దేవాలయ అభివృద్ధి, సమీకృతమార్కెట్, వైకుంఠ దామాలకు ప్రత్యేక నిధులు కేటాయించడంపై శాసన సభ ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కేటాయించిన నిధుల్లో 47 శాతం ఖర్చు చేయకుండా ఉన్నస్థితిలో ఈ సారి అదనంగా నిధులు కేటాయించడం చాలా శుభ పరిణామమన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కి రూ.50కోట్లు, ఖమ్మం మున్సిపల్‌కి రూ.30 కోట్లు, వరంగల్ స్మార్ట్ సిటీకి రూ.180కోట్లు, కరీంనగర్ స్మార్ట్ సిటీకి రూ.100 కోట్లు, సమీకృత మార్కెట్‌ల అభివృద్ధి కోసం రూ.100కోట్లు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసంరూ.100 కోట్లు వైకుంఠ దామాలకు రూ.75కోట్లు, పరిపాలక సంఘాల రూపకల్పనకు రూ.114కోట్లు, హైదరాబాద్ అభివద్ధి కోసం బడ్జెట్‌లో 10000 కోట్లు కేటాయించడం చాలా సంతోషకారమన్నారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను మన ప్రజా ప్రభుత్వ హయాంలో సరిచేయాల్సిన బాధ్యత మన పై ఉందని సభకి తెలిపారు.

పట్టణ నగరాల్లో మరీ ముఖ్యంగా వరంగల్ మహా నగరంలో సగటు మానవుని కలల సౌధమైన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన జీవో కారణం చేత చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పటి జీవో కారణంగా ఇప్పటికి కూడా 25సార్లు అపరాధ రుసుములు కట్టే పరిస్థితి నెలకొందన్నారు. దానివలన వారు ఎటువంటి ఆదరణ, న్యాయం లేక దిక్కుతోచని స్థితిలో నగర వాసులు ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ఒకే దఫా రుసుములు చెల్లించడమా లేక ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉంటే ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో జీతాలు ఇవ్వడానికి, సానిటైజేషన్, వాహనాల మరమ్మత్తులకు కూడా నిధులు లేవనే స్థితిలో ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టాక్స్‌లను ఆన్‌లైన్ ద్వారా చెల్లించడం చేతనేరుగా హైదరాబాద్‌లో జమ చేస్తే హైదరాబాద్ కేంద్రంగా నామమాత్రంగా నిధులు తిరిగి కార్పొరేషన్‌లకు కేటాయించడం వలన లాభాల బాటలో ఉన్న చాలా కార్పొరేషన్‌లు ఈ రోజు నష్టాల బాటలో ఉన్నాయన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో ఎందరో నాయకులు వరంగల్ రావడం రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరం అని ప్రగల్భాలు పలికి పోయారే తప్ప ఏ రోజు కూడా ఒక్క రూపాయి నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు అత్యవసర నిధులను విడుదల చేయాలనుకుంటే చాలా ఇబ్బంది పడాల్సి వచ్చిందన్నారు. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో గత పాలకుల పరిపాలన వలన చాలా వరకునాళాలు, చెరువులు, కుంటలు మునిగిపోతున్నాయన్నారు.

నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఆర్‌టీ యాక్టు ద్వారా కొన్ని విషయాలను సేకరించగా ఎన్నో నిజాలు బయటకు వచ్చాయన్నారు. చాలా చోట్ల పూర్తి స్థాయి ప్రభుత్వ భూములము కబ్జాలు చేసిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పరమైన ఆస్తులు కానీ, భూములను కానీ వెంటనే జప్తు చేసుకుంటూ వాటి రక్షణకోసం ప్రహరీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ప్రజల చేత ఎన్నుబడిన నాయకులే ప్రజల, ప్రభుత్వ ఆస్తులను (భూములను) కబ్జాలు చేయడం చాలా భయానక పరిస్థితి నెలకొందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఒక జీవో తీసుకుని వచ్చి రాష్ట్రంలోని 28 జిల్లాకు పార్టీ జిల్లాకార్యాలయాల నిర్మాణం కోసం జీవో తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగా వరంగల్ కలెక్టర్ ఆనాటి ప్రజా ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారని తెలిపారు. కేటాయించిన భూమి వద్దు అని మళ్ళీ కలెక్టర్‌ని కోరారు. కానీ ఎక్కడ భూమి కేటాయించక ముందే పార్టీ కార్యాలయం నిర్మించారని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేవు, టాక్స్‌లు కట్టడం లేదన్నారు. కార్పొరేషన్ నుంచి కుడా నుంచి కలెక్టర్ కార్యాలయం నుంచి కావాల్సిన దస్త్రాలను సేకరించిన క్రమంలో పూర్తిగా ప్రభుత్వ పరమైన పార్క్ స్థలంలో అన్యక్రాంతం చేసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కట్టారని తెలిపారు. నిర్మించిన కార్యాలయానికి విద్యుత్తు సరఫరాఉన్న క్రమంలో వినియోగదారుని పేరు బీఆర్ఎస్ అని తండ్రి పేరు బీఆర్ఎస్ అని అనుమతులు తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు గత తప్పుడు చరిత్రలను మరిచి పునీతులుగా సభలో మాట్లాడటం మా లాంటి నూతన సభ్యులకు సభ ద్వారా వారు నేర్పే మాటలు ఇవేనా...? అని ప్రశ్నించారు. పార్క్ లైన్‌లో సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కన బెట్టి మరి నిర్మాణాలు చేపట్టారని గతంలో మేము అధికారంలో ఉన్న సమయంలో నేను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పటికి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి జీవో ఉంది కదా అని దాదాపు 20 సార్లు కలెక్టర్‌ని కోరడం జరిగిందన్నారు. ఎన్ని సార్లు తిరిగినా గజం కూడా ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలనిసభ ద్వారా సంబంధిత సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ని కోరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శాసన సభ బడ్జెట్ సమావేశంలో తన ప్రసంగంలోని ప్రతి అంశాన్ని ప్రత్యక్ష ఆధారాలతో వివరించారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రభుత్వంరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిఎస్ పిజిఎం ఎం.చంద్రమౌళి , డీజీఎం సిహెచ్.విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ ములుగు రోడ్డు నుండి హనుమకొండ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు భారీఎత్తున మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలు ఎంతో మెరుగు పడ్డాయని పోటీ ప్రపంచంలో ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లకు ధీటుగా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా టారిఫ్‌లను ప్రజల ముందకు తీసుకురావడం జరిగిందన్నారు. బీఎస్ఎన్ఎల్ సేవలు ఉపయోగించడానికి వివిధ నెట్‌వర్క్‌ల వినియోగదారులు చాలా ఆసక్తితో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర క్యూలు కడుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఎస్ఎన్ఎల్ బ్రాండ్ శక్తిని బ్రాండ్‌ను తమ భుజాలపై మోసిన ఉద్యోగుల సమర్థతను ప్రదర్శించిందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సేవలు చాలా ఉపయోగపడతాయి సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలో ఉంటాయి ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ ఎంతో అవసరం ఉంటుంది. ప్రైవేట్ సంస్థల దోపిడీతో సామాన్య ప్రజలను నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం సహకారంతో భారతదేశంలో నూతనంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ మేనేజర్ శేషు శ్రీనివాస్ బాలు, ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.

అడిషనల్ చీఫ్ సిటీప్లానర్ వెంకన్నకు సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ మహా నగర పలక సంస్థ లో అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ గా పని చేస్తున్న భానోతు వెంకన్న నాయక్ వరంగల్ బల్దియా నుండి జిహెచ్ఎంసికి పదోన్నతిపై బదిలీ కావడంతో గ్రేటర్ వరంగల్ లోని గోర్ బంజారా పలు సంఘాలు శాలువాతో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం హన్మకొండ లో గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపి సీతారాం నాయక్ మాట్లాడుతూ వెంకన్ననాయక్ తన వృత్తిని దైవంగా భావించి,విశిష్ట సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాగ్య నాయక్, రాష్ట్ర తహసిల్దార్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ చౌహన్, గోర్ సేనా రాష్ట్ర అధ్యక్షులు బాణోతు కిరణ్, నాయకులు కున్సోత్ హట్య నాయక్, ఎస్బిఐ ఏజీఎం శంకర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ తేజావత్ బాలాజీనాయక్,కో-ఆపరేటివ్‌యాకుబ్ నాయక్, తెలుగు పీఠాధిపతి భుక్యా బాబురావు, బాధావత్ రాజునాయక్, వి.ఎస్. నాయక్, భుక్యా సాంబయ్యనాయక్, జెడ్.రాందాస్, గోర్ మాటి మలావ్ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంతఊ రాములు నాయక్ , రవీందర్ నాయక్, భూక్యా మల్సూర్, మహేశ్వర్ నాయక్, ఎస్ఐ గంగునాయక్, వాల్య నాయక్, గుగులోతు తిరుపతి, గోర్ బంజార ప్రముఖులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్ : ఇన్‌స్పెక్టర్ సంజీవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ నగర పోలీస్ కమిషనరేట్ పరిది కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిపెగడపల్లిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు నిందితుల ను అరెస్టు చేసి వారి వద్ద 50 గ్రాముల ఎండుగంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలి పారు. ఇన్ స్పెక్టర్ సంజీవ్ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన పుల్లూరిరాజేష్, రాగంపేటకు చెందిన పపావత్ అనిల్, ఎల్లాయిగూడెంకు చెందిన ఆలువాల విపిన్ కుమార్‌లు ముగ్గురు ఔటర్ రింగ్ రోడ్డు పేగడపల్లి చెట్లపొదల్లో గంజాయి సేవిస్తున్నారు. ఈ క్రమంలోనే కేయూ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రాజ్కుమార్, పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అనుమానంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం అమలులో అన్ని ఒత్తిళ్లను అధిగమించి అత్యంత ప్రతిభ కనబరిచి గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకోవడానికి కృషి చేసిన ఎస్సై రాజుకుమార్, కానిస్టేబుళ్ల ఎండి.షబ్బీర్, శ్యామ్ రాజ్, రజినికుమార్, సతీష్‌కుమార్‌లను ఇన్ స్పెక్టర్ సంజీవ్ అభినందించారు.

మత్స్యకారుడు రాజేష్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : టీఎంకేఎంకేఎస్

నవతెలంగాణ-నయీంనగర్



చేపల వేటలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుడు మౌటం రాజేష్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీఎంకెఎం కెఎస్ ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకెఎస్) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్ హాజరై మాట్లాడుతూ ఈనెల 28న కమలాపురం మండల కేంద్రానికి చెందిన మౌటం రాజేష్ అనే మత్స్య కారుడు గ్రామంలోని పెద్ద చెరువులో చేపలవేటకు వెళ్లి చేపలవల కాళ్లకు చుట్టుకొని ప్రమాదవశాత్తు చనిపోయారని విచారం వ్యక్తంచేశారు. మత్స్యకార వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబ పెద్దదిక్కు రాజేష్ మృతితో ఆ కుటుంబం వీధినపడిందని ప్రభుత్వం వెంటనే రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పిల్లలకు ఉచిత విద్య, వైద్య, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎంకేఎంకేఎస్ జిల్లా సహాయకార్యదర్శి మౌటం పవన్ కళ్యాణ్, సమ్మయ్య పాల్గొన్నారు.

బాలికల హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హనుమకొండ



హనుమకొండ బాలసముద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గర్ల్స్ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ కోరారు. సోమవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్‌బిల్, సోప్‌బిల్లులు పెంచి ప్రతి నెల క్రమం తప్పకుండా సోప్ బిల్లు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్లో రూములు నిర్మించాలని, విద్యార్థులకు సరిపడే విధంగా రుచికరమైన ఆహారం అందించాలని లేనిపక్షంలో కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొలగాని జ్యోత్స్న, అడప సుజాత, ఏపూరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడి మృతి..?

- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

నవతెలంగాణ-హనుమకొండ



వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కుమారుడు మృతి చెందాడని బంధువులు ఓ ప్రైవేటు ఆసుపత్రి ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. వివరాలిలా ఉన్నాయి.. వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం బోధమాణిక్యంతం డాకు చెందిన భూక్య జీవన్ (13) ఈ నెల 24న తల్లిదండ్రుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నాడు. అనంతరం జ్వరం వస్తే నర్సంపేటలోని ఓ ఆసుపత్రిలో పలు రక్త పరీక్షలు నిర్వహిస్తే డెంగీ జ్వరం వచ్చిందని, ప్లేట్‌లెట్స్ లక్ష ఉన్నాయని రిపోర్టు ఇచ్చారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు మెరుగైన వైద్య కోసం హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్‌లో చేర్పించారు. ప్లేట్‌లెట్స్ తక్కువ ఉన్నాయని వైద్యులు ఇంజక్షన్ వేశారని, వాంతులు తగ్గలేదని, తగ్గుతూ జీవన్ మరణించాడని తెలిపారు. హాస్పిటలో వైద్యులు మెరుగైన వైద్యం అందించలేదని, సోమవారం వైద్యం వికటించి తమ బాలుడు మృతి చెందాడని ఆరోపించారు.కాగా బాలుడి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు.

దీన్‌దయాళ్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌కు కాలనీ వాసుల వినతి

నవతెలంగాణ-హనుమకొండ

గ్రేటర్ 31వ డివిజన్ పరిధి దీన్‌దయాల్ నగర్ యూటీఎఫ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌కు కాలనీవాసీ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సోమయ్య వినతిపత్రం అందజేశారు. కాలనీలోని 60 ఫీట్ల బీటీరోడ్డు నుండి జేపీనగర్‌కు వెళ్లే దారితో పాటు గుట్టపక్క నుండి శాయంపేటకు వెళ్లు దారిలో అనేక సమస్యలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం వీది లైట్లు కూడా వెలగడం లేదని, సంబంధిత సూపర్‌వైజర్ల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వీది లైట్లు లేక కాలనీ వాసులు విషసర్పాల బారీన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. వర్షాకాలంలో కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక గుట్ట నుంచి వచ్చే వరద నీరు ఇండ్లలోకి చేరుకొని రోగాలబారిన పడుతున్నామని తెలిపారు.

గతంలో బీటీరోడ్లకు సీసీ రోడ్డు వే యుటకు సర్వేకూడా చేసీఇప్పటివరకు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టలేదని తెలిపారు.ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కాలనీవాసుల గోసను పట్టించుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ హెచ్ఎం సోమయ్యతో పాటు కాలనీవాసులు వేడుకుంటున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు.

31న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ అండ్ కమిషనరేట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మారపల్లి సుధాకర్ పిలుపు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరే షన్ ఆధ్వ ర్యంలో ఈనెల 31న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ అండ్ కమి షనరేట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మారపల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ అండ్ కమిషనరేట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి యొక్క డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని జూలై 31న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న 1,20,000 మంది ఉద్యోగులు పాల్గొని ఈ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మారంపల్లి సుధాకర్ కోరారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఏజెన్సీ థర్డ్‌పార్టీ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, మహిళలకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల ప్రమాద బీమా జీవిత బీమా సౌకర్యం కల్పించాలని సుధాకర్‌రావు డిమాండ్ చేశారు.

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన నేత దాసు

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి సీపీఎం నాయకుడు బొల్లం దాసు అని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని ఏసీరెడ్డి నగర్ సీపీఎం నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ ప్రతినిధులు నివాళులర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ బొల్లం దాసు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించాడన్నారు. సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడన్నారు. నీతి నిజాయితీగా నిబద్ధతతో అంకితభావంతో పార్టీ ఇచ్చిన పిలుపులను తప్పకుండా అమలు చేసేవాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, నాయకులు ఎర్ర డానియల్, కల్లెపు కుమార్, దేవరకొండ శేఖర్, బిచ్చాల కొమురయ్య, జోగు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువ రైతుమృతి

నవతెలంగాణ-నర్మెట్ట



విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని తేట్టతండా గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం నర్మెట్ట మండలం తేట్టే కుంటతండా గ్రామానికి చెందిన భూక్యా భాస్కర్ (34)తన వ్యవసాయ పొలంలో గడ్డిమందు కొడుతుండగా ప్రమాదవశాత్తు తన వ్యవసాయ పొలంలో కిందికి వేలాడుతున్న కరెంటు సర్వీస్ వైరు భాస్కర్ మెడకు తగలడంతో కరెంట్ షాక్‌తో మృతిచెందాడు. మృతుడు భాస్కర్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కు టుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెట్టు నరికిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కాశీనగర్ లో చెట్టు నరికిన వ్యక్తిపై పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఆర్అండ్‌బి ఎఈ శ్రీశైలం తెలిపారు. ఆదివారం 'నవతెలంగాణ' లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించి మాట్లాడారు కాశీ నగర్ లో అనుమతి లేకుండా చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తూ ఫారెస్ట్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని సోమవారం ఫారెస్ట్ అధికారులు సైతం పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా రహదారి ప్రక్కన ఉన్న చెట్లను నరికినట్లైతే శాఖా పరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కుమార్‌గౌడ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లాలోని 13మండలాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కాగా, జిల్లా చైర్మన్‌గా చాగల్లు మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులుగా పి.మల్లారెడ్డి, యు.రాజుకుమార్, మోహన్‌రావు, రాజన్న, అంజనేయులు, కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య, జాయింట్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, ఎ.కుమార్, పి.మౌనిక, సందీప్, సురేష్, కోశాధికారిగా ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, అస్లాంపాషా, మహేష్, చంద్రం, రమేష్, సు రేందర్ ఎన్నికయ్యారు.


కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా మహేందర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా జనగామ మండలం శామీర్‌పేటకు చెందిన మాజీ ఎంపీటీసీ గనిపాక మహేందర్‌ను నియమిస్తూ టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరగిరి ప్రీతం సోమవారం ఆయనకు ని యామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన దళితసంఘాల నాయకులకు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్లు సత్యనారాయణరెడ్డి, సుధాకర్, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, జిల్లా నాయకులు ఉడత రవియాదవ్, చక్ర హనుమంతరెడ్డి, చింతకింది మల్లేశం తదితరులు మహేందర్ కు శాలువా కప్పి సన్మానించారు.

జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ శరత్ బాబు



జఫర్‌గడ్ : జనగామ జిల్లా ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్‌గా మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన డాక్టర్ తాటికాయల శరత్‌బాబును నియమిస్తూ రా ష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. శరత్ మాట్లాడుతూ నాపై నమ్మ కంతో కన్వీనర్ పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇందిరా, టిపిసిసి కార్యదర్శి ధబ్బేట రమేష్, ఎస్సీ సెల్ జనగాం జిల్లా నల్ల శ్రీరాములుకు ధన్యవాదాలు తెలిపారు.

బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తాటికొండకు చెందిన అక్కనపల్లి ఉపేంద్ర అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి సోమవారం పరామర్శించి, వైద్యఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత రావెల రవికి మాతృవియోగం

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దిశా కమిటీ మాజీ సభ్యుడు, పార్టీ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి తల్లి పద్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతిపై స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రావెల రవిని ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. పద్మ మృతదేహానికి జనగామ మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలీస్ కానిస్టేబుళ్ల సేవలు మరువలేని : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి



విధి నిర్వహణతో పాటు శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ కానిస్టేబుళ్ల సేవలు మరువలేనివని సీఐ గట్ల మహేందర్ రెడ్డి కొనియాడారు. పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుళ్ల గా పనిచేస్తున్న పలువురు కానిస్టేబుళ్లు పదోన్నతులతో పాటు బదిలీలపై వెళ్లడంతో సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుళ్ల ను ఎస్సైలు మోడం సాయి ప్రసన్నకుమార్, ఎం.లింగారెడ్డిలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సహజమేనని అన్నారు. పదోన్నతులు పొందడం ఉద్యోగులకు మరింత బాధ్యత పెరుగుతుందని గుర్తుచేశారు. పదోన్నతులతోపటు బదిలీపై వెళ్ళుచున్న శ్రీనివాస్, యాకాంబరం, డి.శ్రీనివాస్, భాస్కర్, రాజేందర్, శివకుమార్, శ్రావణ్ నాయక్, సోమేశ్వర్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, ప్రశాంతి, యాకన్న, రాజ్‌కుమార్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆధ్వర్యంలో వసతి గృహాల అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని బీసీహాస్టల్‌ను సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటికీ ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని చెప్పారు. శుద్ధమైన తాగునీరులేదని, సరిగ్గా నిద్రించడానికి బెడ్స్ కూడా ఏర్పాటు చేయడం లేదని అన్నారు. విద్యార్థులకు తక్షణమే మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు మారపాక రమేష్, హరిక్రిష్ణ, నక్క భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి



నవతెలంగాణ-జనగామ

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో అమరుల యాది లో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి పాల్గొని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిమీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారి సంక్షేమం కోసం రూ.5 వేలకోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలన్నారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు తక్షణమే సేఫ్టీమోకులు గీత కార్మికులకు ఉచితంగా అందియాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమానికి హాజరైన బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో బొల్లగాని పుల్లయ్య 36వ వర్ధంతి,సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా ఆగస్టు 2 నుండి 18 తేదీ వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 12 మండలాలలో బైక్ ర్యాలీ ఉంటుంది అని తెలిపారు. కల్లుగీత కార్మికులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జొన్న గోని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, పరిధిల భాస్కర్, బుసిగంపల సమ్మయ్య, గైని సందీప్, జొన్నగోని మనీ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో పందుల స్వైర విహారం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారవడంతో పందుల స్వైర విహారం చేస్తున్నాయి. ఓవైపు వర్షాలు కురుస్తున్నందుకు అక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు, ఈగలతో సీజనల్ వ్యాధులు సంక్రమించనున్నాయి. పెద్దసంఖ్యలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అధికారులు సరైనచర్యలు తీసుకో వడంలో నిర్లక్ష్యంవహిస్తే మూల్యం చెల్లించాల్సి వస్తుందని స్థానికులు అంటున్నారు.

సమీకృత గురుకుల పాఠశాలను మంజూరు చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు సమీకృత గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాద్‌లో గల సీఎం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ పనులు, రిజర్వాయర్ల తోపాటు పర్యాటకపనులు పూర్తి చేసేందుకు, అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో డిగ్రీ , జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసేందుకు సీఎంను కోరామని తెలిపారు. సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్రంలోని మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని తెలిపారు.

సేవ కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది

- లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



అవసరార్థులను ఆదుకునే ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోగల సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24 కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన అధ్యక్షునిగా మాచర్ల పుల్లయ్య, కార్యదర్శిగా చితురాల మహేందర్, కోశాధికారిగా పబ్బ సంతోష్‌తో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్య క్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదరికాన్ని రూపుమాపడానికి లయన్స్ క్లబ్‌సభ్యులు అందరూ చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు, క్లబ్ జిల్లా కార్యదర్శి హబీబ్, రీజియన్ చైర్మన్ కల్వల భాస్కర్‌రెడ్డి, జోన్ చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, పల్లెపాటి జైపాల్ రావు, రాపాక విజయ్, జోడు యాకన్న, వర్రె వెంకన్న, శీల చంద్రశేఖర్, పోగు శ్రీనివాస్, నంగునూరిరవీందర్, అల్లాడి వెంకన్న, నాగమళ్ళ సోమేశ్వర్,పన్నీరు సారంగపణి, గజ్జి సంతోష్ కుమార్, రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

నవతెలంగాణ-జఫర్‌గడ్



త్వరలో జరగబోయే స్థానికసంస్థలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో సీపీఐ మండల విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశం ఎండి.యాకూబ్‌పాషా అధ్యక్షత న జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజారెడ్డి హాజరై మాట్లా డుతూ రానున్నరోజుల్లో జ రగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్య ర్థుల ను గెలిపించుకోవడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. అందుకోసం ప్రణాళికలు రూపొందించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాల్సినా అవసరం ఉందని పేర్కొన్నారు. అనేక హామీ లు ఇచ్చి కేంద్రంలో మళ్లీ అ ధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రెండు రాష్ట్రాల కే అంకితమై దేశ ప్ర జల బాగోగులను గంగలో కలిపిందని విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం సంపన్నులకు ఆసరాగా ప్రభుత్వరంగాన్ని గాలి కి వదిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పాలకుల మాదిరి చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతురి. సుగుణమ్మ మండల కార్యదర్శి జువారి రమేష్, జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, సీనియర్ నాయకులు కూరపాటి చంద్రమౌళి, పెండ్యాల సమ్మయ్య, బుల్లె దూడయ్య,మంద బుచ్చయ్య, జాఫర్, కలకోట ప్రభాకర్, ముసలైయ్య, యాదగిరి, అన్నెపు అజయ్, తాడెం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెరగకపోవడంతో విద్యార్థులు అర్ధాకలి, అరకొర సదుపాయాలతో కాలం వెల్లదీస్తున్నారని పెంచిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను విద్యార్థి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలపై పాలకులు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, మెడికల్ కిట్లు అందజే యాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ వచ్చినా విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం లేదని, పూర్తిగా విద్యార్థుల సంక్షేమం మరచి అధికారులు, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లా కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఇందు, ఆర్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నేతలపై అక్రమ కేసులు బేషరతుగా ఎత్తివేయాలి

- అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న పోలీసులు
- మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మదగ్ధం



నవతెలంగాణ-జఫర్‌గడ్ / బచ్చన్నపేట

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం నిధులు తగ్గించిందని శాంతియుతంగా నిరసన వ్యక్తంచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమంగా న మోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జఫర్‌గడ్, బచ్చ న్నపేట మండలాల్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేసి దిష్టిబొమ్మలను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యకన్నరాథోడ్, నాయకులు మురళీకృష్ణ, సాగర్‌లు వేరేవేరుగా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినవి సరిపోవని నినదించారు. విద్యార్థులు ఏకతాటిపై బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆందోళనలలో పాల్గొంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ ఎస్ఐ శ్వేతపై ఒత్తిడి తీసుకువచ్చి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పై అక్రమ కేసులు బనాయించారన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ పై నిరసన తెలుపుతూ ఉంటే సమస్య పరిష్కారం చూపాలి కానీ కేసులు నమోదు చేస్తూ బెదిరింపులకు పాల్పడటం ప్రజా పాలన అవుతుందా అని ప్రశ్నించారు..? కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 15శాతం నిధులు తాము విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పారు. కానీ ఆచరణలో 7.3శాతం మాత్రమే కేటాయించారన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పిలుపు కంటే ముందురోజు కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారని మరి వారిపై కేసులు బనాయించారా ? అని ప్రశ్నించారు. కుట్ర పూరితంగా విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



ప్రజాపాలన అంటూ ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని విడనాడాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందన్నారు. పోలీసులు అధికార పార్టీ ఆదేశాలు అమలు చేయడం దుర్మార్గపు చర్య బేషరతుగా కేసులు ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఎస్సై శ్వేతా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు ఈ కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అర్జున్ , శ్రీకాంత్, ఇందు, ఆర్య, ఇశ్వర్, అజయ్, బచ్చన్నపేట నాయకులు అఖిల్, ఉదయ్, ప్రశాంత్, ముఖేష్, సాగర్, చరణ్, తేజ్, అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు.

జల్సాల కోసం చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి



అక్రమంగా డబ్బులు సంపాదించి, జల్సాలు చేయాలనే లక్ష్యంతో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మోడం సాయిప్రసన్నకుమార్‌తో కలిసి చోరీకి పాల్పడిన నిందితుడి వివరాలను సిఐ వివరించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌తాలూకా సంఘం మండలం చందూరుకు చెందిన కత్తిఅశోక్ కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో దొంగతనాల ద్వారా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో ఈనెల 25న రాత్రి పాలకుర్తికి చెందిన నరసింహుల ప్రకాశం కిరాణంషాపులో చోరీకి పాల్పడ్డాడని తెలిపారు. సిపి అంబర్ కిషోర్‌ఝా డిసిపి రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య ఆదేశాల మేరకు ఎస్సై ఎం లింగారెడ్డి ఆధ్వర్యంలో విసునూరు లో గల బస్ స్టాప్ వద్ద వాహనాలను తనిఖీచేస్తుండగా ఆటో నుండి అశోక్ అనుమానాస్పదంగా దిగిపోయే ప్రయత్నం చేయగాపట్టుకొని విచారించగా పాలకుర్తిలో కిరాణం షాపులో దొంగతనానికి పాల్పడ్డానని అశోక్ ఒప్పుకున్నారని తెలిపారు. కిరాణం షాపు నుండి దొంగిలించిన రూ.4వేలతో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దొంగతనానికి పాల్పడిన అశోక్‌ని పట్టుకున్న ఎస్సై లింగారెడ్డితోపాటు హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ వి.రాజ్ కమార్, పి.యాకయ్య జి.నరేష్ లను అభినందించారు.

నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సమాజంలో నేటి యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై చింత రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని యువకులు సాయంత్రం వేళలో షటిల్ ఆడుకునేందుకు లైట్ కావాలని కోరగా రూ.3వేలతో ఎల్ఈడీ లైట్లు ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులు ఆటలతో మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ధృఢత్వం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేష్, యువకులు మల్లేశం, నరేష్, మహేందర్, మహేష్,ప్రవీణ్, జగన్, సిద్ధూలు ఉన్నారు



పార్టీ మారేవారిని ఆపేది లేదు : మాజీ మంత్రి ఎరబ్రెల్లి

బీఆర్ఎస్ మండల నాయకత్వాన్ని మార్చాల్సిందేనని కార్యకర్తల డిమాండ్



నవతెలంగాణ-పాలకుర్తి

పార్టీలు మారే వారిని ఆపేది లేదని, ఎవ్వరు వెళ్ళిపోయినా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే కార్యకర్తలు అందరిని కంటికి కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానికసంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. పార్టీ మారుతున్నానని వచ్చేపుకార్లలో వాస్తవంలేదన్నారు. పార్టీలో ఉండే వారు ఉండొచ్చు పోయేవాళ్లు పోవచ్చు అని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎళ్లే బీఆర్ఎస్ కార్యకర్తలను ఎన్నటికీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారకులైన మండల నాయకత్వాన్ని తక్షణమే మార్చాలని ఎర్రబెల్లి ముందు మొర పెట్టుకున్నారు. పాలకుర్తికి చెందిన చారగుండ్ల శివ, ఎడవెల్లి రమేష్ భార్య ఎడవెల్లి స్వరూప అనారోగ్యంతో బాధపడుచుండగా వారిని ఎర్రబెల్లి పరామర్శించారు. జిట్టబోయిన ఎల్లయ్య మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, ఎండి.మదర్, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం జులై 30, 2024 www.navatelangana.com

విద్యాశాఖ అవినీతి అక్రమాలపై

విచారణ చేపట్టాలి

ఆగస్టు 3న ధర్నా : యూటీఎఫ్



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన అక్ర మాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లాశాఖ ఆగస్టు 3న తలపెట్టిన ధర్నా కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ మరిపెడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా రామారావు వచ్చినప్పటి నుండి కార్యాల యం మొత్తం అక్రమాలపుట్టగా మారిందని ఆరోపించారు. అక్రమ డి ప్యూటేషన్లతో పాఠశాలలో ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయంలో చేరి వారి ఇష్టారాజ్యంగా అవినీతి కార్యక్రమాలు చేస్తు న్నారని దుయ్యపట్టారు. హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్లుగా బోధిస్తున్న వారిని వ్యక్తిగత స్వార్థం కోసం వారి కార్యాలయంలో ఉంచుకొని విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నాడని ఆరోపించారు. ఎంఈఓగా పనిచేస్తున్న పూల్ చంద్ కాలంలో మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన అవి నీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో సమాచార హక్కు చట్టం కింద ఎంఆర్సి నిధుల వినియోగం గురించి వివరాలు ఇవ్వమని కోరినా ఇవ్వలేదన్నారు. పాఠశాలకు వెళ్ళని కొంద రు ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం పనిచేస్తున్న వారిపై పెత్తనం చేస్తు న్నారని అన్నారు. డీఈఓ కార్యాలయం ధర్నా విజయవంతమైన తర్వాత మరిపెడ మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. డీఈఓ,ఎంఈఓలు తీరు మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి, శ్యామ్, మంగు, తదితరులు పాల్గొన్నారు.

'హమాలీల కూలి రేట్లు పెంచాలి'



నవతెలంగాణ-మహబూబాబాద్

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎగు మతి, దిగుమతి చార్జీలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి రేషపల్లి నవీన్ కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన హమాలీల సమావేశంలో నవీన్ మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఈనెల 31న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రెండు జతల యూనిఫామ్ ఇచ్చి కుట్టు కూలి డబ్బులు ఇవ్వాలన్నారు. ప్రతి దసరాకు బోనస్, స్వీట్ బాక్స్‌లు ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన సివిల్ సప్లై హమాలీ కార్మికు లకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి జకరయ్య, నాగేశ్వరరావు, ప్రభాకర్, సురేష్, వెంకన్న, నరసయ్య, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

31న చలో అసెంబ్లీ : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్‌లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని, ఇందుకు నిరసనగా ఈనెల 31న చేపట్టే చలో అసెంబ్లీ కార్యక్రమం విజయవం తం చేయాలని పీడీఎస్‌యూ తొర్రూరు డివిజన్ కార్యదర్శి గోశాల మనోజ్ కోరారు. సోమవారం స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మనోజ్ మాట్లాడారు. తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులను కేటాయించాల న్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాల ని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ డివిజన్ ఉపాధ్యక్షుడు ఉడుత వేణు, సహాయ కార్యదర్శి మార్త వినిల్, కోశాధికారి వినయ్, నాయకులు సందీప్, సోమేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

న్యాయ స్థానాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి భాస్కర్

నవతెలంగాణ-తొర్రూరు

న్యాయస్థానాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షతన జరిగింది. సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, టిఎంజేపి జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయస్థాయిలో మాల, మహా అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చే స్తుందని మండిపడ్డారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసు కురావాలన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు. ఆగస్టు7,8,9తేదీన దేశ రాజధాని ఢిల్లీలో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గార అనిల్, జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, శ్రీనివాస్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పీఏసీఎస్ చైర్మెన్, మాజీ ఎంపీపీకి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, అడ్వాలపల్లి తాజా మాజీ సర్పంచ్ రాజునాయక్‌ను సోమవారం మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో అజ్మీరా సారయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అడ్వాల మహేష్, శ్రీనివాస్, సంతోష్, లక్ష్మయ్య, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉండొద్దు



నవతెలంగాణ-గార్ల

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిందని, పలు మార్లు విద్యుత్ కోతలు ఉండటం వల్ల వ్యవసాయానికి రైతులు, రాత్రుల సమయంలో విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోత లపై అనేక సార్లు విద్యుత్ ఎఈ కి చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి 24 గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

'పెద్ద చెరువు'కు రక్షణ కరువు !



- భద్రత లేక పర్యాటకుల ఇబ్బందులు



నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు సరిహద్దు ప్రాంతంలో ఉన్న పెద్ద చెరువు అలుగు ప్రకృతి అందాలు తిలకించేందుకు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి పర్యాటకులు తరలొస్తుంటారు. ఈ నేపథ్యంలో పర్యాటకుల ఆనందానికి హద్దులు లేకుండా అలుగు జలపాతంలో జలకాలాడతారు. కానీ, అలుగుల వద్ద పోలీసులు, అధికా రుల నిఘా లేకపోవడంతో పర్యాటకుల సందడి హద్దులు మితిమీరుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చే కొందరు యువకులు మద్యం తాగుతూ, చిందులు వేస్తున్నారు. దీంతో ఇబ్బందికరంగా ఉన్నదని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు ప్రమాదాలు సంభవించి యువకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. అయినా చెరువు అలుగు వద్ద భద్రత ఏర్పాటు విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి చెరువు వద్ద పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేసి అలుగుల వద్ద ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

పర్యాటకంగానూ..

ఏండ్ల చరిత్ర కలిగిన బయ్యారం పెద్ద చెరువును చూసేందుకు, ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు నిత్యం ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు. సందర్శకులకు మౌలిక వసతుల కల్పన, బోటింగ్ ప్రతిపాదనలు ఉన్నా అవి కార్య రూపం దాల్చలేదు. చెరువుకి వచ్చే మార్గం కూడా సరిగా లేదని సందర్శకులు పేర్కొంటున్నారు. అలుగు పడుతున్న సమయంలోనే వందల మంది పర్యాటకులు చెరువును చూసేందుకు వస్తారని స్థానికులు అంటున్నారు. చెరువు వద్ద మౌలిక వసతులు కల్పించి ఆ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా విరజిల్లుతుందని పర్యాటకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద చెరువును కాపాడు కునేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

ఉన్నతస్థానంలో నిలబెట్టేదే చదువు : ఎమ్మెల్యే భూక్య మురళినాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

చదువే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ బి మురళీ నాయక్ అన్నారు. ఇటీవల విడుదలైన తెలంగాణ పాలిసెట్(పాలిటెక్నిక్) ఫలితాల్లో స్టేట్ 5వ ర్యాంకు సాధించిన విద్యార్థి ముత్యాల పార్థసారథిని సోమవారం తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో చదువు మానవమనుగడకు, గౌరవానికి ప్రతీక అని అన్నారు. మానుకోట నుండి స్టేట్ ర్యాంకులు రావడం గర్వకారణమన్నారు. స్టేట్ ర్యాంకు సాధించిన పార్థసారథి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఇలాంటి విద్యార్థులే ఉన్నత విద్యనభ్యసించి కొత్తకొత్త ఆవిష్కరణలతో దేశ భవిష్యత్తును మారుస్తారన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి నిమిషం విలువైందని విద్యార్థులకు సూచించారు. చదువుతోనే మన భవిష్యత్తుకు బంగారుబాట పడుతుందని, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా చదువుకోవాలని ఆకాంక్షించారు. కాగా స్టేట్ 5వ ర్యాంకు సాధించిన ముత్యాల పార్థసారథి తల్లిదండ్రులు గీతా వాణి, ప్రవీణ్ స్థానిక స్పెషల్ యూపీఎస్, గుండ్రాతి మడుగు పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పార్థసారథిని రాష్ట్ర బీసీ నాయకులు శంతన్ రామరాజు, దళిత హిందూ పరిషత్ బాధ్యులు గొర్రె చిట్టిబాబు, ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు కమ్మగాని కష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమ నాయకులు ధరమ్ సోత్ నారాయణ్ సింగ్, వర్ధమాన సినీ సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

విద్యార్థులకు బుక్కులు, పలకలు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ సబ్ స్టేషన్ తండాలో సోమవారం విద్యార్థులకు బుక్కులు, పలకలను ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ అభిమాని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థు మధ్యన కమిషనర్ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించాలి

- ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

పోలిస్ యంత్రాంగం డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి ఘటనా స్థలికి చేరుకోవాలని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్‌లో నిర్వహించిన నేర సమీక్షలో ఎస్పీ మాట్లాడారు. శాంతిభద్రత పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడేలా పనిచేయాలని అన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేయాలన్నారు. చట్ట పరిధి కేసులు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలిసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు సాంకేతిక వ్యవస్థను ఉపయోగించుకోవాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు డ్రగ్స్ డ్రైవ్స్ చేపట్టాలని పలు సూచనలు చేశారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని బొమ్మకల్ గ్రామ కార్యదర్శిగా గత ఐదేళ్లుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై పెద్దవంగరకు వెళ్లిన నరేష్‌ను సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు పొడిశెట్టి శారదా సైదులు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసులేటి వెంకట్రామయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్, గిరగాని ఐలయ్య, కారోబార్ గిరగాని రామస్వామి, సీఆర్పీ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాగం ?

- అధికారంలో ఉన్నా...

గుర్తింపు లేదని ఆవేదన



నవతెలంగాణ-గార్ల

గార్ల మండల కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాగం వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు తమ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అయినప్పటికీ పార్టీలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెంకటరెడ్డి ఇంటిలో అసమతివాదులు సమావేశం జరపడం ఇందుకు తార్కానంగా నిలుస్తోంది. కొందరు నాయకుల సమాచారం మేరకు తాము మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నామని, బీఆర్ఎస్‌లో నుండి వచ్చిన వారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో పెత్తనం చెలాయించి, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఇబ్బందులు పడుతూ కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా నిలిచిన వారిని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ లో వీరి ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. త్వరలోనే మండల కేంద్రం లో అసమ్మతి వాదులు అందరూ కలిసి పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసుకుని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆహ్వానించాలని తీర్మానం చేసినట్లు తెలిసింది. అసమ్మతి గళాన్ని రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్, డి సిసి,పిసిసి కమిటీలతో పాటు, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లనున్నట్లు చర్చలు జరిపినట్లు విశ్వాసనీయ సమాచారం. కాగా పదేండ్ల పాటు అధికారానికి దూరంగా ఉండి బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గెలచి అధికారం చేపట్టిన విషయం విధితమే. కానీ, కొద్ది నెలల్లోనే మండల కాంగ్రెస్ పార్టీ లో అసమ్మతి జ్వాలలు వినిపించడం పట్ల పలువురు రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ అసమ్మతి గళం పిసిసి వరకు వెళ్తుందో లేక మంత్రి వర్గం వీరిని సమన్వయం చేస్తుందో వేచి చూడాల్సిందేనని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీలో అసమ్మతి వాదం ఇలాగే కొనసాగితే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆర్ వెంకట్రామయ్య, ఎ సాంబశివరావు, జి వెంకటరెడ్డి, కృష్ణరెడ్డి, సాగర్ బాబు, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, టి కృష్ణగౌడ్, షంషాద్ బేగం, వీర్యా, హతిరాం, తదితరులు ఉన్నారు.

కానిస్టేబుల్ ఖలీముద్దీన్‌కు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-చిన్నగూడూరు

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో పోలిస్ కార్యాలయంలో విధులు సమర్థవంతంగా నిర్వహించిన కానిస్టేబుల్ ఖలీముద్దీన్‌కు జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకేన్ అభినందించి సోమవారం ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖలీముద్దీన్ మాట్లాడుతూ ప్రశంస పత్రం అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఉత్తమ సేవలే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

మండల వ్యవసాయాధికారి రాంజీ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

ఖరీఫ్ పంట సాగులో రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందొచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి బానోతు రాంజీనాయక్ తెలిపారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ... రైతులకు పచ్చిరొట్ట ఎరువుల వాడకం, వాటి ప్రాముఖ్యత గురించి పలు సూచనలు చేశారు. మాగాణి భూముల్లో పచ్చిరొట్ట ఎరువు వాడకంతో భూసారం పెంపొందుతుందని అన్నారు. జీలుగ పిల్లిపెసర అలసంద, పప్పుదినుసులు తదితరవి రైతులకు మేలు చేస్తాయన్నారు. భూమిలో పోషకపదార్థాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని, పచ్చి రొట్ట పైర్లు సాగు వల్ల సూక్ష్మ పోషక పదార్థాలు లోపాలు రాకుండా ఉంటాయని అన్నారు. తెల్ల చౌడు నల్ల చౌడును నివారిస్తాయని, భూసార పరిరక్షణకు తోడ్పడతాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకంలో రెండు పద్ధతులు ఉంటాయని తెలిపారు. పచ్చిరొట్ట పైర్లను పొలంలో చెల్లి, అవి పెరిగిన తర్వాత, అదే పొలంలో అక్కడక్కడ భూమిలోకి కలియ దున్ని పంట తర్వాత వేసుకోవడం, పచ్చిరొట్ట చెట్ల ఆకులు బయట నుండి సేకరించి పొలంలో కలియ దున్ని కుళ్ళ నిచ్చి తరవాత వేసుకోవడం చేసుకోవచ్చని తెలిపారు. ఖరీఫ్ పంటకు ముందు లేదా రెండో పంటకు తర్వాత తొలకరి వర్షాలు పడిన వెంటనే దున్ని ఎకరాకు 12 నుంచి 15 కిలోల జీలుగా విత్తనం, జనుము ఎకరానికి 20 కిలోల విత్తనం చల్లాలని అన్నారు. దీర్ఘకాలిక పంటలు, పండ్లతోటలలో వరుసల మధ్య పచ్చిరొట్ట పైర్లు వేసి పెరిగిన తర్వాత పూత దశలో కలియదున్నాలని తెలిపారు. జనుము పంట వేసి పూత దశలో దున్నితే 10 నుంచి 12 టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుందని, అలాగే జీలుగా ఎనిమిది నుంచి పది టన్నుల పచ్చి రొట్ట ఎరువు వస్తుందని, ఉలవలు లేదా అలసందలు పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో దున్నితే 5 నుంచి 6 టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుందని తెలిపారు. రైతులు త్వరపడి భూసారం లేని పొలాల్లో వేసి భూసారాన్ని పెంచి అధిక దిగుబడి పొందాలని సూచించారు.

అంతర్జాతీయ టెక్నికల్ అంపైర్‌గా రాజేందర్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్ పోటీలకు టెక్నికల్ అంపైర్‌గా కేసముద్రం జెడ్పీహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ నియామక మయ్యారు. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు ప్యారిస్ నగరంలో జరిగే పారా ఒలంపిక్స్‌కు ఇండియా తరుపున బాడ్మింటన్ క్రీడలకు టెక్నికల్ అఫిషియల్‌గా వెళ్తున్నాడు. ఈ సందర్భంగా మహబూబాబాద్ అథ్లెటిక్ అసో సియేషన్ తరపున కొమ్ము రాజేందర్(అంతర్జాతీయ బాడ్మింటన్ ఎంపైర్) కు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు : డిపో మేనేజర్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డిపో పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సులను వివాహాది శుభ కార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన బస్సులు అద్దెకు ఇస్తున్నట్టు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి సోమవారం తెలిపారు. బస్సులు కావలసినవారు 9959226053, 70321 82456, 9989148206లో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

ఈనెల 31న దివ్యాంగుల ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం: డీఈవో

నవతెలంగాణ- ములుగు



ఆర్టిఫిషియల్, లింబ్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కార్పొరే షన్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఐఎంసీఓ) వారి ఆధ్వర్యంలో జులై 31న ములుగు జిల్లాలోని భవిత కేంద్రం ములుగు లో 18 సంవత్సరాలలోపు పాఠశాలలో చదువుతున్నటువంటి దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నామని జిల్లా విద్యాధికారి జి పాణిని సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా ఏ రకమైన ఉపకరణాలు అవసరమో అంచనా వేసిన అనంతరం వాటిని అందచేస్తారని వివరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ గుల్లపెళ్లి సాంబయ్య మాట్లాడుతూ ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తప్పని సరిగా ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు, 2 పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్ (వైకల్యం 40 శాతం లేదా అంత కన్నా ఎక్కువగా ఉండాలి) యుడిఐడి (యూనిక్యూ డిజిబిలిటీ ఐడి) కార్డు లేదా సదరం సర్టిఫికెట్ లేని వారు సమీపంలోని ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికెట్ పొంది వాటి యొక్క జిరాక్స్ కాపీలపై మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించి తీసుకురావాలని ఆయన వివరించారు. వివరాలకు మీ మండలంలోని ఐఈఆర్పీలను లేదా 97058 56344 లో సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం జులై 30, 2024 www.navatelangana.com

పాఠశాల అభివృద్ధిలో పేరెంట్స్ కమిటీ పాత్ర కీలకం

నవతెలంగాణ-పర్వతగిరి

పాఠశాల అభివృద్ధిలో పేరె ంట్స్ కమిటీ పాత్ర ఎంతో కీలకమని రోళ్లకల్ ఆర్‌డీ ఎఫ్ ప్రధానో పాధ్యాయులు బాషబోయిన రాములు అన్నారు. హైస్కూల్‌లో సోమవారం తల్లిదండ్రుల సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాల పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా కందికట్ల ప్రకాష్, వైస్ చైర్మన్ గా కట్ట శ్రీనివాస్, ముఖ్య సలహా దారులుగా ఆమడగాని రాజు యాదవ్ నియమితులయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు సలహాలు, సూచనలు ఇస్తూ మా వంతు బాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపా ధ్యాయులు రమేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపై గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశాయిపేట పైడిపల్లి రోడ్డులోని కాకతీయ కెనాల్ పై ఉన్న బ్రిడ్జిపై గుంతలు పడడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో విషయం తెలిసిన పైడిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్ తన సొంత ఖర్చులతో సోమవారం బ్రిడ్జిపై పడిన గుంతలను పూడ్చారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ ఆరెపల్లి, పైడిపల్లి నుండి దేశాయిపేట మీదుగా ప్రతిరోజు వందలాది వాహనదారులు వరంగల్ వెళుతుంటారని ఈ క్రమంలో దేశాయిపేట సమీపంలోని కాకతీయ కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జిపై గుంతలు పడి ఇనుప సలాకులు బయటకు రావడంతో వాహనాదారుల తోపాటు పాదాచారులు పడుతున్న ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం గుంతలను పూర్తిగా పూడ్చి వేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం, నాయకులు సురేందర్, అనిల్, సుధీర్, శ్రీను, చిరంజీవి, సుధాకర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు..

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మావోయిస్టుల బంద్ నేపథ్యంలో పస్రా సీఐ గద్ద రవీందర్ ఆధ్వర్యంలో తాడ్వాయి స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన పోలీస్ బలగాలతో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపడుతున్నారు. గత రెండు రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం- ములుగు జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాలలోని గుండాల మండలం దామరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్‌లో మావోయిస్టు దళ సభ్యుడు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం దామరతోగు ఎన్‌కౌంటర్ ను ఖండిస్తూ ములుగు. భూపాలపల్లి జిల్లాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునివ్వడంతో. అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పోలీస్ బలగాలు మోహరించి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దామరతోగు ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తూ ములుగు. భూపాలపల్లి జిల్లాల బంద్‌కు పిలుపునివ్వడంతొ మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉండడంతో పోలీసు బలగాలు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీసులు ఆర్మీ రమేష్, జాజ సాంబయ్య, పూజారి రమేష్, సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఔట్‌సోర్సింగ్ పోస్టుల ఎంపికపై అభ్యంతరాలను ఈనెల 3 లోపు సమర్పించాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల లో ఔట్‌సోర్సింగ్ పోస్టుల ఎంపికపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 3న సాయంత్రం 4 గంటల లోపు వ్రాతపూర్వకంగా సమర్పించాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బి.మోహన్ లాల్ తెలిపారు. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ విభాగాలకు చెందిన 32 పోస్టులకు పొరుగు సేవల క్రింద(ఔట్‌సోర్సింగ్) నియమించుటకు అభ్యర్థులు జతపరచిన సర్టిఫికేట్ ఆధారంగా 32 మంది మెరిట్ లిస్టు చేసి ప్రకటించడం జరిగిందన్నారు. 32 మంది మెరిట్ లిస్టు పై ఎమైనా అభ్యంతరాలు ఉంటే ములుగు ప్రభుత్వ వైద్యశాల నందు ప్రిన్సిపాల్ రూమ్ (48) వద్ద రాతపూర్వకంగా ఈనెల 3 న సాయంత్రం 4 గంటల లోపు సమర్పించగలరని , అన్నిఅభ్యర్ధనలను పరిశీలించిన తరువాత ఎంపికైన వారిని పిలిచి, సెలక్షన్ కమిటి వారు ఒరిజినల్స్ సర్టిఫికేట్స్ పరిశీలించిన తరువాత ఎవరివైనా సర్టిఫికేట్స్ లో పొరపాట్లు ఉంటె మెరిట్ లిస్టు లో తరువాత ఉన్నవారికి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అవకాశం ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

మండల వ్యాపంగా మెడికల్ క్యాంపు లు నిర్వహించాలి

నవతెలంగాణ -తాడ్వాయి

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామగ్రామాన మెడికల్ క్యాంపు నిర్వహించాలని, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన కారణంగా మండలంలో ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ములుగు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య లు ప్రత్యేక శ్రద్ధతో మండలంలోని ముఖ్యంగా బంధాల లవ్వాల, కొండపర్తి, కాటాపూర్ గ్రామాల్లో డెంగ్యూ మలేరియా జ్వరాలతో బాధపడుతున్నారని, తక్షణమే మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందించి మలేరియా డెంగ్యూ విష జ్వరాలు తగ్గేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సింగిల్ విండో డైరెక్టర్లు యానాలసిద్ధి రెడ్డి, రంగనబోయిన జగదీష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బుషబోయిన రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ నాయకులు నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31న అసెంబ్లీకి వినతి పత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



రాష్ట్ర ఆటో యూనియన్ల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్

నవతెలంగాణ -ములుగు

ఈ నెల 31న అసెంబ్లీకి వినతి పత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేపీసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి అత్యవసర సమావేశం జరిగింది. సోమవారం ఈసమావేశాన్ని ఆటో నగర్ లో నిర్వహించారు. ఈసమావేశానికి ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నరేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ హజరై మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 31న బుధవారం రోజున అసెంబ్లీకి వినతి పత్రం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆటో డ్రైవర్లకు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెంగాణ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్ భీమా, హెల్త్ కార్డుల సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినట్లయితే రాబోయే రోజుల్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆందళనలు చేపడతామన్నారు. సమావేశం అనంతరం ఆటో బతుకులు సీరియల్ 6వ ఎపిసోడ్ వేల్పుల నరేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అడ్డాల డ్రైవర్స్ , హైమాడ్ హరీష్, ఓంకార్ చారీ, కిరణ్, తిరుపతి, కుమార్, సాయి, సందీప్, నరేష్, వినయ్, కర్ణకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం..

కీ.శే నెమలి ఉదయ్ సాయికుమార్ జయంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య కుమారుడు కీర్తిశేషులు నెమలి ఉదయ్ సాయికుమార్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ అధికారిక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి హాజరై మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన నెమలి నర్సయ్య మాదిగ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా, ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెమలి ఉదయ్ సాయి దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో కేంద్ర హోం అఫైర్స్ డిపార్టుమెంట్‌లో సెంట్రల్ బీసీ వెల్ఫేర్ కమిషన్ ఉద్యోగం చేసేవాడని అంత పెద్ద స్థాయిలో ఉద్యోగం చేస్తూ అనతి కాలంలో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని ఉదయ్ నెమలి ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతీ యువకులు గొప్ప చదువులు చదివి కులం, వర్గం, మతం అనే తేడా లేకుండా దేశం కోసం, పేద ప్రజల కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. నేడు నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవిందరావు పేట గ్రామంలోని మొత్తం ఆంగన్‌వాడీ



సెంటర్ లోని పిల్లలకు పౌష్టికాహారం అందించడం, చాలా గొప్ప విషయమని, ఉదయ్ లేని లోటును పూడ్చలేకున్నా ఆ కుటుంబానికి మా వంతు సహకారం తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నెమలి భావన అంగన్ వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిశు సంరక్షణ పథకం మండల సూపర్ వైజర్ తులసీ, అనంత లక్ష్మీ స్థానిక ప్రధానోపాధ్యాయులు కొర్ర రఘు రామ్, పీఏసీఎస్ డైరెక్టర్ జెట్టి సోమయ్య, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జంపాల శేఖర్ మహాజన్, జిల్లా కార్యదర్శి, గణపాక సుధాకర్ తల్లిదండ్రులు నెమలి నర్సయ్య, స్వరూప, డాక్టర్ నెమలి గాంధీ దళిత నాయకులు మునగాల వెంకన్న , సన్నగుండ్ల వెంకన్న, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, జంగిడీ ప్రకాశ్ , నెమలి బాలకష్ణ, నెమలి సాయిప్రసన్న, పాఠశాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఔషద మొక్కలపై అవగాహన

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని ఎదిర గ్రామంలో సోమవారం ఔ షద మొక్కలు వాటి వినియోగం పై కాఫెడ్ స్వ చ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిరణ్ పాల్గొన్నారు. కిరణ్ మాట్లా డుతూ ఇప్పుడు చాలామంది భూముల కోసం అడవులను నరికి ఆక్రమిం చు కుంటున్నారు. ఇలా చేయడం వలన అటవీ సంపదను కోల్పోతున్నామన్నారు. అడవిలో దొరికే ఔషధ మొక్కలు కూడా అంతరిం చిపో తున్నాయని, వాటిని మనం కాపాడుకోవాలి మీ ఇంటి చుట్టూ పక్కల అడవిలో దొరికే పండ్లు, ఔషధ మొక్కలని పెంచండి. అడవిలో దొరికే పండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. బయట దొరికే పండ్ల కన్నా అడవిలో దొరికే పండ్లు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటా యన్నారు. ఈకార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి.హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్స్ ఇందిరా, ఉషారాణి, పద్మ ప్రశాంత్ నరేష్ 70 మంది పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద బాధితునికి చేయూత

రూ.వెయ్యి, 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని మొద్దులగుడెం గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య ఇల్లు ఆదివారం అగ్ని ప్రమాదానికి గురి అయ్యి కాలి బూడిద అయింది. ఇంటి లో పల రూ.లక్ష, బంగారం, మోటార్ సైకిల్, ఫ్రిజ్ గ్యాస్ బండ లికేజ్ వలన పేలిపోయి ఇంట్లో వస్తువులు కాలిపోయి నర్సయ్య కుటుంబం బజారున పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు లాకవత్ నర్సింహా నాయక్ తో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాలమేరకు పిట్టల నర్సయ్య కుటుంబానికీ 50కేజీల సన్న బియ్యం, కుటుంబసభ్యులకు బట్టలు, రూ. వెయ్యి అందజేశారు. నర్సయ్య కుటుంబానికీ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గోవింద్ నాయక్ ఇల్లు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, వెలిశాల స్వరూప, లావుడియారాంచందర్ బుల్లెట్ ఓదెలు, గడ్డమీది భాస్కర్, ములుగు జిల్లా సీనియర్ నాయకులు గజ్జి ఎలందర్, తాటికొండ శ్రీనివాస్ చారి మదికొండ రమేష్, మెడదుల వెంకన్న, ఆర్.శేఖర్ పి,సమ్మయ్య , జి,రమేష్, వార్డ్‌మెంబర్, చంటి, గుండె, సోమయ, డి.వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

విద్యార్థి సంఘాలపై ఆరోపణలు తగవు

ఎఐఎస్‌బీ జాతీయ కమిటీ సభ్యుడు హాకీం నవీద్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమాన్యం విద్యార్థి సంఘాల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అనవసర ఆరోపణలు చేయడం తగదని అఖిలభారత విద్యార్థి బ్లాక్ (ఎఐఎస్‌బీ) జాతీయ కమిటీ సభ్యులు హాకిమ్ నవీద్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక కళాశాల అనుమతి పొంది అనేక బ్రాంచిలు నడుపుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో దోచుకుంటున్నాయన్నారు. ప్రవేట్ జూనియర్ కళాశాల దోపిడిని ప్రశ్నించిన విద్యార్థి సంఘాలపై చందాల పేరిట అసత్య ప్రచారాలు చేస్తూ ఎదురు దాడికి దిగడం సరికాదన్నారు. జిల్లాలో ఉన్న జూనియర్ కళాశాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుస్తుంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. విద్యార్థి సంఘాలపై అసత్య ఆరోపణలు చేస్తే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. తక్షణమే విద్యార్థి సంఘాలపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వరంగల్



ఎమ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమతండాలో ఉన్నటువంటి పాత ట్రాన్సఫార్మర్‌తో విద్యుత్ తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి గ్రామ ప్రజలు సమస్యలను పరిష్కరించాలని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డీఈ, ఏడీఏఈకి విషయాలు చర్చించడంతో సోమవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో అమతాండ ప్రజలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బోడ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షులు భాస్కర్ వార్డు మెంబర్ బోడ ధన్సింగ్, లైన్‌మెన్ శ్రీనివాస్ ,శివ, బానోత్ వీరా సింగ్, భూక్య తారా సింగ్, సునావత్ రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ రిపేర్ డబ్బులు వసూలు చేసిన నాయకులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాకాల వాగు నుండి పంట పొలాలకు సాగునీరు అందించే, లిఫ్ట్ రిపేర్ లో ఉందని రైతుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, సోమవారం రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. యాసింగి సాగు కోసం కోపాకుల చెరువు పారకం ఆయకట్టు కింద సాగు చేసుకొనే రైతుల వద్ద కొంతమంది నాయకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఇంతవరకు లిఫ్ట్ రిపేర్ చేయకపోవడంతో నాట్లు వేసుకోవడానికి ఇబ్బందికరంగా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ మొత్తంలో వసులైన డబ్బులు లిఫ్ట రిపేర్ చేయక ఇంతవరకు లెక్క చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం చెరువు నిండకపోవడంతో ఇప్పుడు అదే నాయకులు మళ్లీ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. గతంలో అక్రమ వసూళ్లపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇంతవరకు వారిపై చర్యలు తీసుకోలేదని తెలిపారు.గతంలో ఆయకట్టు మరమ్మత్తుల కొరకు జెసిబి కి డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వర్షాకాలం కోపాకుల.చెరువు నిండక లిఫ్ట్ పని చేయక ఇంతవరకు పొలాలను సాగు చేయ లేని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమ వసూలు చేసిన నాయకులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మా పై దృష్టి సారించి లిఫ్ట్ ఇరిగేషన్ నిధుల విషయంపై ప్రభుత్వంతో చర్చించి రిపేర్ చేయించాలని రైతులు వేడుకుంటున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- పర్వతగిరి



మండల కేంద్రం లోని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు వెంకన్న తల్లి మేరుగు ఎల్లమ్మ ఇటి వల మృతి చెందగా సోమవారం దశదినకర్మ కు మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, నాయకులు రంగు కుమార్, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, దోనికెన సదానందం, చిన్నపెల్లి దేవేందర్, ఎర్రబెల్లి శ్రీను, మడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం ప్రభుత్వ సుబేదారి హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా భోగేశ్వ ర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు విద్యా వలంటీర్లను నియమించి బదిలీ అయిన ఎస్జీటీ లను అందరినీ వెంటనే రిలీవ్ చేయాలని, స్కావెంజర్లను నియమించాలని,పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, పియస్ హెచ్.ఎం పోస్టుమంజూరు చేయాలని, నాలుగు డి.ఏలు మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సిపియస్ విధానం రద్దు చేయాలన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షులు జె. స్వామి, తన్వీర్, బుచ్చచారీ, పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉటుకూరి అశోక్, వివిధ మండలాల బాధ్యులు పూర్ణచందర్, రమేష్, పాటి రవి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈటెల దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో మత్స్యపారిశ్రామిక సంఘం ప్రాంగణం వద్ద మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌జమున దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ నిత్యం పేద ప్రజలను ఆదుకునే నాయకుడని అన్నారు. ముదిరాజ్‌ల కోసం పోరాడే పాలకుడని, ముదిరాజ్ అనే వ్యక్తి స్ట్రీట్ ఫైటర్ కాదని ఎదురుగా పోరాడె స్టేట్ ఫైటర్ అని రాజేందర్ మాటలని గుర్తు చేసారు. కలసికట్టుగా ఉంటే దేనినైనా సాదించవచ్చునని ముదిరాజ్ కలయిక ఆదర్శవంతంగా ఉండటం సంతోషకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పథ్వీరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దమ్మ నాగరాజు, మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షులు పెద్దమ్మ శ్రీనివాస్, ఎఫ్‌సీఎస్ ఉపాధ్యక్షుడు పిట్టల జితేందర్, కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్, రాయల్, భాజపా రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్, ముదిరాజ్ సంఘం డైరెక్టర్లు, కులపెద్దలు, ఈటల అభిమానులు, హసన్‌పర్తి నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ జిల్లా కోశాధికారిగా భాషిపాక ఎల్లేష్ ఎన్నిక

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రానికి చెందిన భాషిపాక ఎల్లేష్ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కన్వీనర్ కాసాని ఉపేందర్ మాదిగ తెలిపారు .సోమ వారం జిల్లా కేంద్రం బతుక మ్మకుంట సమీపంలోని వైఎస్ఎస్ఆర్ భవన్ లో సోమవారం మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎమ్.జే.ఎఫ్) తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు గాదే రమేష్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ కాసాని ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సూర్య దినపత్రిక రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్ ను ఎమ్.జే.ఎఫ్ జనగామ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, వారి అభివద్ధికి కషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కషి చేయాలన్నారు. జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్.జే.ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు కుమార్, నూతన అధ్యక్షులు రవి ఉపాధ్యక్షులు ఎడవల్లి సోమన్న ప్రధాన కార్యదర్శి ఆశిష్ సహాయ కార్యదర్శులు గుగ్గిళ్ళ అశోక్ బండిపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

జనగామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్‌కు సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించబడినటువంటి ఘనగాని మహేందర్ గారిని జనగామ డిసిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నిడిగొండ శ్రీనివాస్ మరియు నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ కలిసి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరియు కొమ్మూరు ప్రతాపరెడ్డి గారు హక్కున చేర్చుకుంటారని వారు కొనియాదడం జరిగింది ఒక దళిత బిడ్డకు దక్కిన అరుదైన గౌరవంగా భావించారని వారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ముదిరాజ్ మహాసభ గ్రేటర్ అధికార ప్రతినిధిగా గోనెల రమేష్ నియామకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన గోనెల రమేష్‌ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ బండ ప్రకాష్, బయ్య స్వామికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సంఘ బలోపేతానికి కషి చేస్తా అని అన్నారు. రానున్న రోజుల్లో ముదిరాజ్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతానని తెలిపారు. ప్రభుత్వం నుంచి ముదిరాజులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యమపోరాటానికి సిద్ధపడతానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం జులై 30, 2024
www.navatelangana.com



ప్రకృతి అందాల నడుమ

భీముని పాదం జలపాతం

ఆటవీశాఖ ఆధ్వర్యంలో సందర్శకులకు సౌకార్యాలు

సండే వచ్చిందంటే సందర్శకుల సందడి


నవతెలంగాణ-గూడూరు

ప్రకృతి అందాలను వర్ణించాలంటే ప్రపంచాన్నే చుట్టేయాలా....! ఏ మన చుట్టురా లెవా....? గల గల పారే జలపాతాన్ని (నయాగరా) చూడ్డానికి కేసడకే వెళ్ళాలా ...... ఏ మనం తిరిగే ప్రాంతంలో లేవా? మనం నివసించే ప్రాంత పరిసరాల్లోనే రామనీయమైన ప్రకృతి అందాలు పరవళ్ళు తొక్కే నయాగరానంటే జలపాతాలు ఎన్నో ఉన్నాయి. కానీ, వాటివైపు చూడం కదా ..కనీసం తెలుసుకోవటానికి కూడా ప్రయిత్నించం. కానీ ఎంతో సుందరమైన ప్రకృతి అందాలు గలగలా పారే జలపాతాలు ఎన్నో ఉన్నాయి. గూడూరు మండల శివారు అడవుల్లో ఉన్న భీముని పాతం పర్యాటకులను తన అందాలతో మంత్రముగ్దుల్ని చేస్తుంది. బీమునిపాదం నుంచి నిత్యం జలం జాలు వారుతూ ఉంటుంది. అంతేకాకుండా చుట్టూ ఎతైన కొండలు,పెద్దపెద్ద చెట్లు మధ్యలో జలపాతం మనస్సుకు హాయినిస్తుంది



భీమునిపాతం పెరేలా వచ్చింది...

గూడూరు మండలంలో సీతంగారం గ్రామపంచాయతీ పరిధి కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో రెండు గుట్టల మధ్య ఉంది. పూర్వం ఈ ప్రాంతంలో యాదవులు ఎక్కువగా ఉండేవారు. ఇక్కడున్న రెండు గుట్టల్లో ఓ గుట్టను పాపలక్ష్మిక్క అని పిలిచేవారు. ఈ గుట్టపైనే యాదవులు మేడలు(గుడిసె) కట్టుకొని నివసించేవారు. వేసవికాలం రావటంతో చెట్లతో వ్యాపించి ఉన్న గుట్టలు కాలిపోతున్నాయి యాదవులు కట్టుకున్న మేడలు కూడా కాలిపోతున్న క్రమంలో రెండు గుట్టల నడుమ భీముడు అడుగు వేసి నీటితో మంటలను అర్పి అక్కడవున్న యాదవులను రక్షించినట్టు కథలుగా చెబుతారు. ఈ పాదం నుంచి నీరు నిత్యం వానాకాలం, ఎండాకాలం అనే సంబంధం లేకుండా జలపాతం జాలువారుతుంది. అప్పటినుంచి ఈ ప్రాంతాన్ని భీముని జలపాతంగా పిలుస్తున్నారు. ఈ పాదం నుంచి వచ్చే నీరు ఎక్కడి నుంచి వస్తుందో అంతుచిక్కని విషయం. బీముని జల పాతం పర్యటకులతో నిత్యం కలకలలాడుతుంది. ఈ అటవీ ప్రాంతంలో నివసించే ఇక్కడి రైతులు ఈ నీటిని వృథా కానివ్వకుండా సద్వినియోగం చేసుకుంటున్నారు. వ్యవసాయనికి వాడుకోగా మిగిలిన నీటిని రైతులు భీముని జలా పాతం దేవుడి తమకిచ్చిన గొప్పవరంగా ఇక్కడ రైతులు భావిస్తారు. భీమునిపాధం ఓ వైపు ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాధనిస్తునే మరో వైపు రైతులకు అన్నం పెడుతూ రైతుల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకుంటుంది.



సందర్శకుల సందడి ..

ఓభీముని పాదము జల పాతం తిలకించేందుకు సందర్శకులు హైదరాబాద్ , ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని ప్రాంతాల నుండి వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో బారీగా తరలి వస్తున్నారు. జాలు వాలుతున్న నీటి క్రింద కేరింతలు వేస్తూ సందర్శకులు సందడి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అటవీ శాఖ ఆధ్వర్యంలో కట్టదుద్దమైన చర్యలు చేపట్టారు



అటవీశాఖ ఆధ్వర్యంలో భీముని పాదం వద్ద సౌకర్యాలు

గూడూరు అటవీశాఖ కార్యాలయం పరిధిలోకి వచ్చె భీముని పాదం జలపాతం వద్ద రూ.54లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. జలపాతం వద్ద వెళ్ళే దారిలో ఆకర్షనీయమైన ఆర్చిని ఏర్పాటు చేశారు. రాతి బండలతో సందర్శనలకు తిలకించే విధంగా ఫ్లోరింగ్ చేపట్టారు. జలపాతం వద్ద సందర్శకులు తిలకించే విధంగా కుర్చునేవిధంగా వాచ్ టవర్‌ను కుడా నిర్మించారు. సందర్శకుల సౌకర్యంగా టాయిలెట్స్, నీటి సౌకర్యం కల్పించారు. సందర్శకులకు సౌకర్యవంతంగా 3షెడ్‌లను ఎర్పాటు చేశారు. ఏకో టూరిజం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కమిటీ ఏర్పాటు చేశారు. పలువురు వాచర్లను నియమించారు. భీముని జలపాతం సోలార్ సిస్టంతో సిసి కెమరాల పర్యవేక్షణలో వుంది. ఎప్పటికప్పుడు జలపాతం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో గూడూరు అటవీశాఖ డివిజినల్ అధికారి చంద్రశేఖర్, గూడూర్ రేంజ్ అధికారి బి సురేష్ ఆధ్వర్యంలో క్షేతస్థాయి అటవీశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు.

సర్పంచ్ ఎన్నికలకు సై..



ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు

మాస్టర్ ట్రైనర్లను పంపించాలని

ఎస్ఈసీ ఉత్తర్వులు

రిజర్వేషన్లపై వీడని ఉత్కంఠ..

పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

నవతెలంగాణ-మల్హర్‌రావు

సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించింది. ఈ ఏడాది జనవరి 31తో పంచాయతీ పాలక వర్గాల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. జీపీలకు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేపట్టిం ది. తాజాగా ఆ శాఖ ఉన్నతాధికారులు, బీసీ కమిషన్, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఆగస్టు మొదటి వారంలోపు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు క్షేతస్థాయిలో శిక్షణ అందించేం దుకు జిల్లా నుంచి ఐదుగురు డాటా ఎంట్రీ ఆపరే టర్లను (మాస్టర్ ట్రెనర్లు)గా ఎంపిక చేసి హైద రాబాద్ కు పంపించాలని ఎస్ఈసీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి షురు కానుంది. పోటీకి సై అంటున్న ఆశావాహుల్లో సర్కారు నిర్ణయం ఆనందం కలిగిస్తోంది.

మండలంలో 15 గ్రామ పంచాయతీలుండగా వాటి పరిధిలో 128 వార్డులున్నాయి. వీటికి 2018లో ఎన్నికలు నిర్వహించగా ఈ ఏడాది జనవరి 31తో పాలకవర్గాల గడువు ముగిసింది. జీపిలు గడువు ఈ ఏడాది జనవరిలో స్పెషల్ ఆపిసర్ల పాలన కొనసాగుతున్న విషయం విదితమే. పంచాయతీలకు ఆరు నెలల పాటు పాలకవర్గాలు లేనట్లైతే కేంద్రం నుంచి అందాల్సిన నిధుల విడుదల నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిదులు అందక పంచాయతీల్లో ఇబ్బందికర పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో జీపీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభు త్వం భావిస్తోంది. అవసరమైన కసరత్తు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించింది.

ఏర్పాట్లపై యంత్రాంగం దృష్టి..

సచివాలయంలో తాజాగా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పంచాయతీ ఎన్ని కల ప్రక్రియ నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు మొదటి వారం లోపు గ్రామ, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ సైతం ఆలోపు చేపట్టాలని సూచించారు. సీఎం ఆదేశాలకనుగుణంగా జిల్లాల్లోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లా నుంచి ఐదుగురు డాటా ఎంట్రీ ఆపరేటర్లను మాస్టర్ ట్రెనర్లుగా ఎంపిక చేసి వారి వివరాలు సంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మాస్టర్ ట్రెనర్లకు ఆగస్టు 2వ తేదీన ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇటీవల జరిగిన పార్ల మెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా ఆధారం గ్రామాల్లో ఓటరు జాబితాలను ప్రకటించి వార్డుల వారీగా సిద్ధం చేయనున్నారు. పంచాయతీ ఓటర్లు 650 లోపు ఉన్నట్లైతే ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు. 200 మందికి రెండు, 400 మందికి మూడు, 400-650 మందికి నాలుగు, 650కి మించితే మరో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. గతంతో పోల్చితే వార్డు స్థానాల సంఖ్య పెరిగే అవ కాశముందని అధికారులు చెబుతున్నారు.

రిజర్వేషన్లపై ఉత్కంఠ..

ఓటర్ల జాబితా సిద్ధమయ్యాక రిజర్వేషన్ల ఖరారు, బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సిబ్బంది వంటి ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. అయితే రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ నిర్దిష్ట గడువు ఎంచుకొని ఆ లోపు నివేదిక అందించాలని సీఎం ఆదేశించారు. అయితే బీసీల కులగణన ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయడం ఇప్పట్లో సాధ్యమయ్యే అవకాశముండదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా లేక రిజర్వేషన్లు మారుస్తారా అనే దానిపై ఆశావహులతో పాటు రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దీనిపై స్పష్టత నిచ్చే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు పల్లెల్లో సందడి మొదలైంది. ఆశావహులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

నత్తనడకన పంటల నమోదు

క్రాప్ బుకింగ్ చేయడంలో

ఏఈవోల నిర్లక్ష్యం

మండలంలో సాగు

21,600 ఎకరాలు

క్రాప్ బుకింగ్ జరిగింది

3,800ఎకరాలు మాత్రమే...

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖరీఫ్‌లో సాగవుతున్న పంటల నమోదు నత్త నడకన సాగుతోంది. క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను ఆన్లైన్ చేయాల్సిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులు(ఏఈ వోలు) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా రైతుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పటి కప్పుడు సాగైన పంటల వివరాలను సేకరించడానికి బద్దకిస్తున్నారని, కొందరైతే ఫీల్డ్ కు వెళ్లకుండా ఆఫీసుకు పరిమితమై అక్కడి నుంచే గుడ్డిగా లెక్కలు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మండల స్థాయి అధికారి నుంచి కింది స్థాయి ఏఈవోలను సమన్వయం చేసుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో క్రాప్ బుకింగ్ ప్రక్రియ నెమ్మదించింది. ఫలితంగా ఖరీఫ్ పంటల నమోదులో మండలం వెనుకబడినట్లుగా తెలుస్తోంది. సాగవుతున్న పంటలకు క్రాప్ బుకింగ్ మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. మండలంలో అధికారుల లెక్కల ప్రకారం వరి 15,000ఎకరాలు, పత్తి 3,500ఎకరాలు,మిర్చి 2,500ఎకరాలు, ఇతర పంటలు 600ఎకరాలు మొత్తం 21,600 ఎకరాల్లో పంటలు సాగవుతాయని తెలిసింది. ఇందులో 3,800 ఎకరాల్లో, 18 శాతం మాత్రమే క్రాప్ బుకింగ్ జరిగినట్లుగా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.ఇంకా దాదాపు 17,800 ఎకరాలకు క్రాప్ బుకింగ్ చేయాల్సి ఉంది.



ఆలస్యమైతే ఇబ్బందులు

పంటల వివరాల నమోదును ఎప్పటికప్పుడు చేయడం వలన ప్రభుత్వాని సరైన డేటా అందుతుంది. తద్వారా ఏ రైతు ఏ పంట అమ్ముతున్నాడనేది ప్రభుత్వానికి ముందుగా తెలుస్తుంది. ధాన్యం కొనుగోళ్లలో కూడా అవకతవకలు జరగడానికి ఆస్కారం ఉండదు. ఒకవేళ క్రాప్ బుకింగ్ చేయడం ఆలస్యం చేస్తే కొనుగోళ్ల దగ్గరికి వచ్చే సమయానికి ఏఈవోలు ఏదో ఒక పంటను నమోదు చేసి చేతులు దులుపుకుంటారు. మండలంలో ఇలాంటి సంఘటనలు గతంలో జరిగి రైతులు ఇబ్బందులు పడిన పరిస్థితులు సైతం ఉన్నాయి. పంటల నమోదుకు ప్రతి ఐదువేల ఎక రాలకు ఒక ఏఈవోను ప్రభుత్వం నియమించింది. వారు వారి పరిధిలో సాగవుతున్న పంటల వివరాలను ఆన్లైన్లో ఎంట్రీ చేయడానికి ప్రత్యేక యాప్ ఇచ్చింది. ఫీల్డ్‌కి వెళ్లి ఫొటో దిగి అక్కడ సాగవుతున్న పంటలను చూసి నమోదు చేయాలి. ఏఈవోలు ఎంట్రీ చేసిన డేటా సరైందో కాదో తెలుసుకునేందుకు ఏవో,ఏడీ,డీఏవో ఫీల్డు వెళ్లి పరిశీలిస్తారు. అయితే క్షేతస్థాయిలో ఇదంతా సక్రమంగా జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలను పాటించి పనిచేసే వారు మండలంలో కొందరు మాత్రమే ఉన్నట్టుగా రైతులు చెబుతున్నారు. దీనికి తోడు రుణమాఫీ కార్యక్రమం రావడంతో ఏఈవోలు క్రాప్ బుకింగ్ పూర్తిగా మరిచిపోయారని తెలుస్తోంది. మండల వ్యవసాయ అధికారులు మాత్రం క్రాప్ బుకింగ్‌కు సెప్టెంబర్ వరకు తుది గడువు ఉన్నట్టుగా చెబుతున్నారు.

చలో ఢిల్లీ వంగపల్లి దీక్ష కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు రేణికుంట్ల రాము ఆధ్వర్యంలో చలో ఢిల్లీ వంగపల్లి దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలికటి రాజయ్య హాజరై మాట్లాడుతూ ఢిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద వచ్చేనెల 6న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ చేపట్టే దీక్షను విజయవంతం చేయాలన్నారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కొరకు మాదిగల పోరాటం కొనసాగుతున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం 2014 ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు కాలయాపన చేస్తున్న దన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు చేస్తున్న దీక్షకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండల దేవరాజ్, మండల నాయకులు రేణికుంట్ల రాజ్ కుమార్, మారపల్లి మహేందర్, సరిగొమ్ముల ప్రభాకర్, ఎలుకటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన @3వ రోజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఢిల్లీలోని(ఎఐసిసి) కార్యాలయం వద్ద గిరిజన లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కొనసాగుతోంది. లంబాడి గిరిజనులకు గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన జేఏసీ అశోక్ రాథోడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 3వ రోజుకు చేరింది. తండాలు అభివృద్ధి చెందాలంటే గిరిజనులకే గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నంగావత్ భాస్కర్ నాయక్ తెలిపారు. గిరిజన లంబాడిలకు రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని భాస్కర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గణపురం సంతలో ఆకతాయి మోసం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో సోమవారం జరిగే సంతలో చాక్లెట్లకు ఇచ్చే పిల్లలు ఆడుకునే నోటు ఇచ్చి కూరగాయల వ్యాపారిని ఓ ఆకతాయి మోసం చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... రేగొండ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన సూర వనిత కూరగాయలు అమ్ముకొని కుటుంబాన్ని పోషిం చుకుంటోంది. ఈ క్రమంలో గణపురం సంతకు కూరగాయలు అమ్ముకు నేందుకు వచ్చింది. రాత్రి కావడంతో ఒక ఆకతాయి చాక్లెట్లకు వచ్చే ఆడుకునే రూ.500 నోటు ఇచ్చి కూరగాయలను తీసుకున్నాడు. అనంతరం వనిత ఆకతాయికి కూరగాయల డబ్బులు రూ.30 తీసుకొని రూ.470 ఇచ్చింది. ఆ ఆకతాయి వెళ్ళాక ఆ నోటు ను చూసి లబోదిబోమంది.

మావోయిస్టులకు ఉనికే లేదు

కాటారం సీఐ నాగార్జునరావు

నవతెలంగాణ - మహాదేవపూర్



మావోయిస్టులకు ఈ ప్రాంతంలో ఉనికే లేదని కాటారం పోలిస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునరావు అన్నారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. మావోయిస్టు అమ రవీరుల సంస్మరణ వారోత్సవాలు ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు మావో యిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు ఈ ప్రాంతంలో ఆనవాళ్లే లేవని అన్నారు. మావోయిస్టుల ఉనికే లేదని స్పష్టంగా ప్రకటించారు. మావో యిస్టుల కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పోలీసు యంత్రాంగం చెక్ పెడు తున్న నేపథ్యంలో మావోయిస్టులకు ఉనికి లేకుండా పోయిందని అన్నారు. మావోయిస్టు అగ్ర నేతలు సైతం ఈ ప్రాంతం నుంచి ఆ పార్టీలో ఎవ్వరు కూడా ప్రస్తుతం పనిచేయడం లేదని సీ ఐ నాగేశ్వర్ రావు అన్నారు. అయినప్పటికీ మావోయిజం సాహిత్యం పట్ల ఆకర్షితులుగా తయారు చేసేందుకు మావోయిస్టులకు అవకాశం లేకుండా యువతకు ఇతోదికంగా పోలీసు యంత్రాంగం సహకారాలు అందిస్తున్నదని వివరించారు. జయశం కర్ భూపాలపల్లి జిల్లా, కాటారం పోలీస్ సర్కిల్ పరిధి కాటారం, అడవి ముత్తారం, కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో మహాదేవపూర్ రహదారిపై కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి సిఐ నాగార్జునరావు వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానితులు ఎవరైనా సంచరిస్తే డయల్ 100కు వివరాలు అందజేయాలని కోరారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపడం నేరమనే విషయం పట్ల అవగాహన కల్పించారు. కార్డెన్ సెర్చ్ కార్యక్ర మాలను సైతం నిర్వహించనున్నట్లు వివరించారు.

31న శ్రీలక్ష్మి - భూలక్ష్మి సహిత బొడ్రాయి పోచమ్మ పునర్ ప్రతిష్టాపన మహెూత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఈనెల 31న బుధవారం నుండి ఆగస్టు1 గురువారం వరకు శ్రీలక్ష్మి-భూలక్ష్మి సహిత బొడ్రాయి గ్రామ పోచమ్మ పునర్ ప్రతిష్టాపన మహెూత్సవం వేద పండితులచే అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ సంక్షేమం కొరకు ప్రారంభిచనున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఆలయ ఉద్యోగి మహేష్‌కు జాతీయస్థాయి గౌతమి బంగారు నంది అవార్డు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో డోలు వాయిద్యడిగా పనిచేస్తున్న చిలుముల మహేష్‌కు కళా రంగంలో డోలు వాయిద్యం, గాయకులు (సన్నాయి)విశిష్ట సేవలను, సామాజిక సేవ సాంస్క తిక కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చాటాడు. గుర్తించిన విశ్వవిఖ్యత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ గౌతమేశ్వర గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో జులై 28న హైదరాబాద్ లోని త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో అవార్డు అందజేశారు. గౌతమేశ్వరా గోసంరక్షణ సమితి చైర్మెన్ ఆకుల విద్యాసాగర్, గురూజి ఎస్వీఆర్ డిజిటల్ చైర్మెన్ డాక్టర్ ఏస్వీ ఆర్ వెంకటేష్, అవధానుల ప్రసాద్ ప్రముఖ నత్యకరుణి ఉజ్వల మహిళ ఆయుర్వేద నిపుణులు దేవి, ఉపాసకులు డాక్టర్ చీమల కోటేశ్వరి, సినీ పరిశ్రమ హంస గోల్డ్ మాన్ దుర్గం చిన్నయ్య కాలేశ్వరం గ్రామానికి చెందిన డాక్టర్ కవి రచయిత భాస్కర్ శర్మ జాతీయ స్థాయి గౌతమి బంగారు నంది అవార్డు అందుకున్నారు. ఆయనను సోమవారం పలువురు గ్రామస్థులు, ఆలయ ఉద్యోగులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

'బత్కయ్యచారి కుటుంబాన్ని ఆదుకోవాలి'

నవతెలంగాణ- మహాదేవపూర్

జీవనోపాధి కోసం బోర్లగూడెం వచ్చి స్థిరపడిన విశ్వకర్మ వడ్రంగి కొండపర్తి బత్కయ్యచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శి అందే భాస్కరచారి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం రాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ తో వృత్తి పనులు చేసుకునే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. అందులో తన ద్విచక్ర వాహనంతో బాటు దూగోడ మిషన్, పవర్ సా, పేపర్ మిషన్లు, పనిముట్లు, డ్రిల్లింగ్ మిషన్, తదితర పరికరాలు పూర్తి కాలిపోయాయి. బాధిత యజమాని ఇంట్లో లేరు. అర్ధరాత్రి కావడంతో మంటలు అదుపుచేయలేకపోయారు. చుట్టుప్రక్కల వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెనుప్రమాదం తప్పింది. విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయిన బాదిత కుటంబానికి విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



మారుమూల ప్రాంతాలను సందర్శించిన సిఐ

నవతెలంగాణ-మహదేవపూర్

కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా మహదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల మండలంలోని ముకునూర్ గుత్తికోయ గూడెంను మహదేవ్ పూర్ సీఐగా కొత్తగా ఛార్జ్ తీసుకున్న రామచందర్‌రావు సోమవారం సందర్శించారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా మారుమూల ప్రాంతమైన ముకునూరు గుత్తి కోయిల గూడెం పలిమెల ఎస్సై తమాషా రెడ్డితో కలిసి సందర్శించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని, కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. మావోయిస్టులకు సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం నేరం అన్నారు. కొత్త వారు వస్తే వెంటనే పోలీస్ లకి సమాచారం అందించాలన్నారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున చేపల వేటకు వెళ్లొద్దని అలాగే నివాస ప్రాంతాలలో నీరు నిల్వలు ఉంచొద్దన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.